

2లో...

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

2లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 35

సహర్

ఉ॥ 04 : 30




నల్లగొండ

# వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 18, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


## రైతులపై వరికోత యంత్రాల

# కిరాయి భారం



ప్రభాతవార్త-నల్లగొండ : దుక్కిచేయడం మొదలు.. పంట విక్రయం వరకు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుతున్న అన్నదాతలకు దిగుబడులు అంతంతమాత్రంగానే వస్తున్నాయి. ఈ ఏడాది యాసంగిలో ఒక వైపు తెగుళ్లు..మరోవైపు వడగళ్ల వానలు తీవ్ర నష్టాన్ని మిగల్చగా వరికోతలతో రైతులకు మోత పడుతోంది. జిల్లా వ్యాప్తంగా వరికోతలు మొదలవగా యంత్రాల కిరాయిలు భారీగా పెరిగాయి. ధాన్యాన్ని కల్లాలకు, మిల్లులకు, ఇళ్లకు తరలించేందుకు రవాణా చార్జీలు సైతం తడిసి మోపెడవుతున్నాయి. డీజిల్, పెట్రోల్ ధరలను సాకుగా చూపుతూ యంత్రాలు, ట్రాక్టర్ల యజమానులు ధరలను అమాంతం పెంచేస్తున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలతో ముప్పు పొంచి ఉన్న ప్రస్తుత వేసవిలో ఎంత ఖర్చుకైనా వెనుకాడకుండా వరికోతలను ముమ్మరం చేసే క్రతువులో నిమగ్నమవుతున్నారు.

వివరాలు 2లో..



## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల

# పోరుబాట

నాలుగేళ్లు అయినా ఊసే లేని సర్వీస్ క్రమబద్ధీకరణ

కొనసాగుతున్న నిరసనలు

28 నుండి నిరవధిక సమ్మె

నడిగూడెం/గుండాల, ప్రభాతవార్త : సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, ఇచ్చిన హామీని అమలు చేయడంలో జాప్యం చేస్తుందని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పోరుబాట పట్టారు. గ్రామాల్లో సుమారు 50 పైచిలుకు పనులు నిర్వహిస్తూ అధికారు లకు, ప్రజల కు అందుబాటులో ఉంటూ అహర్నిశలు శ్రమిస్తున్నా రు. సర్వీస్ క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వ తాత్సారాన్ని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినప్పటికీ పట్టనట్లుగా వ్యవహరించడం సరైంది కాదంటున్నారు.

ఉద్యోగాల నియామకం సమయంలో మూడేళ్ల ప్రొబెషనరీ పీరియడ్ అని పేర్కొంటూ నియామక ఉత్తర్వులు ఇచ్చారు. నోటిఫికేషన్‌లో కూడా పేర్కొన్నారు. నాలుగు

2లో...




## యాదగిరిగుట్టలో అనధికారిక దుకాణాల మూసివేత

వార్త కథనానికి స్పందన

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త

ఎటువంటి టెండర్ లేకుండా అనధికారికంగా నిర్వహిస్తున్న దుకాణాలపై ఎట్టకేలకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. యాదగిరిగుట్ట దేవస్థానంలో అనధికారిక దుకాణాలపై సోమవారం ప్రచురితమైన వార్త కథనానికి స్పందించిన అధికారులు ఆయా దుకాణాలను మూసివేయించారు.

వార్త ఎఫెక్ట్



## బాధితులకు.. సత్వర న్యాయం



ఎస్పీ అపూర్వరావు

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాధుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాధులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి భాదితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాధుదారునికి భరోసా,

2లో..

## చౌటుప్పల్‌లో దొంగల హల్‌చల్

తాళం వేసిన ఇండ్లనే టార్గెట్ చేసుకున్న దొంగలు..

భయభ్రాంతులకు గురౌతున్న పట్టణ ప్రజలు

చౌటుప్పల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలో వరుస దొంగతనాలు చోటు చేసుకోవడంతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. ఇంటికి తాళం వేసి ఉందన్న విషయాన్ని పసిగట్టిన గుర్తు తెలియని వ్యక్తులు ఇండ్లల్లోకి దూరి బీభత్సం సృష్టిస్తున్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని



2లో...

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోరుబాట

(మొదటి పేజీ తరువాయి..)

సంవత్సరాలు గడిచినా సర్వీస్ క్రమబద్ధీకరించకపోవడం పట్ల కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల కొరత తీవ్రంగా ఉండేది. 2018 సంవత్సరానికి ముందు మూడు, నాలుగు గ్రామాలకు ఒకే పంచాయతీ కార్యదర్శి ఉండేవారు. వాస్తవంగా పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఒక్కొక్క గ్రామపంచాయతీకి ఒక పంచాయతీ కార్యదర్శి ఉండాలి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 2018లో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఇందుకు గాను నోటిఫికేషన్ నెంబర్ 2560/సిపిఆర్ అండ్ ఆర్ఈ/బి2/ 2017, తేదీ 31 ఆగస్టు, 2018 ప్రకారం ఏప్రిల్ 12, 2019న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరారు. నోటిఫికేషన్ ప్రకారం ప్రొబేషనరీ పీరియడ్ 11 ఏప్రిల్, 2022కు పూర్తి అయింది. శాసనసభ సాక్షిగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రొబేషనరీ కాలాన్ని మరో స ంవత్సరం పెంచుతూ ప్రకటన చేశారు. జీవో నెంబర్ 26 ప్రకారం 15 జూలై, 2021న జీవో జారీ చేశారు. సదరు జీవో నెంబర్ 26 11 ఏప్రిల్, 2023న ముగిసింది. నాలుగు స ంవత్సరాల ప్రొబేషనరీ కాలం కూడా పూర్తి అయింది. అయినప్పటికీ సర్వీస్ క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వం మౌనం వహించడం సరైంది కాదని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అంటున్నారు. ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో నిరంతరం శ్రమిస్తున్నారు. వారి శ్రమ ఫలితంగా గ్రామాలు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అవార్డులకు కూడా ఎంపికయ్యాయి. గ్రామాలభివృద్ధిలో ప్రధాన భూమిక వహిస్తున్న తమ సమస్యలు పరిష్కరించకపోవడం శోచనీయమంటున్నారు. సర్వీస్ క్రమబద్ధీకరణ చేయాలని లేని పక్షంలో నిరవధిక సమ్మెకు దిగుతామని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పంచాయతీరాజ్ కమీషనర్‌కు ఈ నెల 13న నోటీస్ ఇచ్చారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలంటున్నారు. ఈ నెల 12 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 17 నుండి 21 వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని నిర్ణయించారు. సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి కార్యదర్శులు విధులకు హాజరయ్యారు. ఈ నెల 24న ముఖ్యమంత్రికి పోస్టు కార్డులు పంపనున్నారు. 25న డిఎస్ఆర్ యాప్‌ను అన్ ఇన్‌స్టాల్ చేయాలి. 26న అఫీషియల్ గ్రూప్స్ నుండి బయటకు రావాలి. ఈ నెల 27న జూనియర్ పంచాయతీ కార్యదర్శులంతా జిల్లా కేంద్రాలకు చేరుకుని ప్రధాన కూడళ్లలో శాంతియుతంగా ర్యాలీ చేపట్టాలి. అనంతరం కలెక్టర్ కార్యాలయాల వద్దకు ప్రదర్శనగా వెళ్లి వినతిపత్రాలు అందజేయాలి. 28న నిరవధిక సమ్మె చేపట్టాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల పరిషత్ కార్యాలయాల ముందు నిరవధిక నిరసనలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇదిలా ఉండగా మూడేళ్ల ప్రొబేషనరీ పీరియడ్‌లో నెలకు రూ. 15 వేలు వేతనం చెల్లించారు. 2022లో వేతనం రూ. 15 వేల నుండి 28,719లకు పెంచారు. సర్వీస్ క్రమబద్ధీకరణ మాత్రం జరగలేదు. 2018 ఆగస్టులో రాష్ట్ర వ్యాప్తంగా 9355 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఉద్యోగాలు పొందిన వారు 2019, ఏప్రిల్ 12న విధుల్లో చేరారు. నాలుగేళ్లుగా సర్వీస్ క్రమబద్ధీకరణకై ఎదురుచూస్తున్నారు. రోజు 10-12 గంటల పాటు విధులను నిర్వహిస్తూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేసే విషయంలో జాప్యం చేయడం ప్రభుత్వానికి తగదు అంటున్నారు. ఇప్పటికే చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో కార్యదర్శులు పాల్గొంటున్నారు. ఈ నెల 28న జరపతలపెట్టిన నిరవధిక సమ్మెలో అందరూ పాల్గొని ప్రభుత్వం కళ్లు తెరిపించాలని, సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు.

## తప్పని ఎదురుచూపులు

### -ప్రొబెషన్ టైమ్ ముగిసినా కదలని రెగ్యులరైజ్ ఫైల్

ఉద్యోగాల రెగ్యులరైజ్ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల (జేపీఎస్)లు ఎదురుచూస్తున్నారు. వారి మూడేండ్ల ప్రొబెషన్ కాల వ్యవధి గత ఏడాదే ముగిసింది. అయితే సీఎం కేసిఆర్ వీరి ప్రొబెషన్ కాల వ్యవధిని మరో ఏడాది పెంచిన సంగతి తెలిసిందే. అది కూడా ఈ నెల 11తో పూర్తయ్యింది. అయినా వారి రెగ్యులరైజేషన్ పై ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు వెలువడకపోవడంతో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ కమిషనర్‌కు సైతం సమ్మె నోటీసులు జేపీఎస్ సంఘం సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది. 2018 ఆగష్టులో 9355 జేపీఎస్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. అదే ఏడాది అక్టోబర్‌లో పరీక్ష నిర్వహించగా 2019 ఏప్రిల్ 12న జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా విధుల్లో చేరారు. అప్పటి నుండి వారు విధులు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామ పంచాయతీలు ఉండగా వాటి పరిధిలో 302 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. నిత్యం అనేక ఒత్తిళ్లకు గురవుతూ విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులరైజ్ ఉత్తర్వులు అందకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తొలుత మూడేండ్ల ప్రొబెషనరీ టైం విధిస్తూ అగ్రిమెంటన చేసుకున్నారు. 2020లోనే మూడేండ్లు పూర్తయ్యాయి. అయితే వారిని రెగ్యులర్ చేయకుండా ప్రొబెషన్ టైమ్ మరో ఏడాది పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటన చేశారు. జీతాన్ని రూ.15వేల నుండి 28,719 వేలకు పెంచారు. ప్రస్తుతం నాలుగేండ్ల కాల వ్యవధి కూడా పూర్తవ్వడంతో జేపీఎస్ రెగ్యులర్‌పై జేపీఎస్, రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ సెక్రటరీల వివరాలు పంపాలని పీఆర్ డైరెక్టర్ డీపీవోలను ఆదేశించినట్లు తెలుస్తోంది. గత నాలుగేండ్లలో ఎంతమంది జేపీఎస్‌లు ఉద్యోగానికి రాజీనామానాలు చేశారు. జేపీఎస్‌ల ప్రొబెషన్ టైం ముగిసింది. ఇప్పటివరకు రెగ్యులరైజేషన్ పై ఎలాంటి ఆర్డర్స్ లేవు, పనిఒత్తిడి ఉన్నతాధికారుల వేధింపులు భరించలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. అన్ని పనులు చేస్తున్నా ప్రతి నెల జీతాలు ఆలస్యంగా అందుతున్నాయని జేపీఎస్‌లు చెబుతున్నారు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 15.83 కోట్ల ఇంటి పన్నులు వసూలు చేయాలని డిమాండ్ అధికారులు పెట్టగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సుమారుగా 12.08 కోట్లను పన్నుల రూపకంగా వసూలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా గత నాలుగు ఏళ్ళుగా నామమాత్రం వేతనంపై విధులు నిర్వహిస్తున్న జూన్ పంచాయతీ కార్యదర్శులు తక్షణమే తమకు రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ అదికారులకు సమ్మె నోటీసులు ఇవ్వడం ప్రారంభించారు.



## వరి ధాన్యం కొనుగోళ్ళకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

### -అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**భువనగిరి, ప్రభాతవార్త :**

యాసంగి వరి ధాన్యం కొనుగోళ్ళకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డీ.శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కాన్ఫరెన్స్ హాల్‌లో యాసంగి 2022 -23 ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాట్లపై ఆయన అధికారులకు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ నెల 19న తేదీ బుధవారం నుండి రైతుల నుండి యాసంగి ధాన్యం కొనుగోలు చేపట్టాలని, అందుకు కావాల్సి న ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని , రూ.6 లక్షల 9 వేల 972 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి అంచనాలా ఉందని, ఇందులో రూ.5లక్షలు మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రావచ్చని అంచనా అన్నారు. జిల్లాలో 317 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోళ్ళు పూర్తి చేయాలని తెలిపారు. వేసవి దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో టెంట్ సౌకర్యం, మంచినీటి వసతి తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.వీ.భూపాల్‌రెడ్డి, జిల్లా గ్రామీణ అధికారి అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, సివిల్‌సప్లై డీఎం గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా సహకార అధికారి పరిమళాదేవీ, జిల్లా మిల్లర్ల అసోసియేషన్ సెక్రటరి పసునూరి నాగభూషణం, కోశాధికారి వెంకటేశం, అధికారులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో దోపిడి దొంగల హల్‌చల్

(మొదటి పేజీ తరువాయి..)

శివాజీనగర్‌కు చెందిన కె.బాలరాజు కుటుంబ సభ్యులతో కలిసి హైద్రాబాద్‌కు వెళ్లాడు. ఇంట్లో ఉన్న ఎక్వేరియంలోని చేపలకు మేత వేయడం కోసం సోదరుడైన వెంకటేశ్వర్లుకు తాళం చేతులు ఇచ్చి వెళ్లాడు. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి వేసిన తాళంను పగులగొట్టి ఇంట్లోకి దూరారు. ఈ విషయంపై సోమవారం ఉదయం తన సోదరుడు ఫోన్లో విషయం తెలుపగా హైద్రాబాద్ నుంచి చౌటుప్పల్‌కు వచ్చి చోరీ జరిగినట్లు గుర్తించి ఇంట్లో పరిశీలించగా గదిలో ఇంట్లో ఉన్న బీరువాను తెరిచి అందులో ఉన్న 10 తులాల వెండి పట్టాలు, అరతులం బంగారం రింగు, కొంత నగదును అపహారించుకెళ్లారు. అదే విధంగా బీసీ కాలనీలో నివాసం ఉంటున్న రాళ్లబండి సుధాకర్‌స్వామి కుటుంబ సభ్యులతో కలిసి మొదటి అంతస్తులో పడుకున్నారు. కింద ఇంటి తాళ ం పగులగొట్టి ఇంట్లోకి చోరీ చేయడం కోసం ప్రయత్నిస్తున్న క్రమంలో సమీప ఇంట్లో ఉన్న చింతల రమేష్ శబ్దాలు విని ఒక్కసారిగా కేకలు వేయడంతో దోపిడికి వచ్చిన వ్యక్తులు పారిపోయారు. వెంటనే పైన నిద్రిస్తున్న సుధాకర్ కిందికి వచ్చి ఇంటిని పూర్తిగా పరిశీలించారు. ఎలాంటి చోరీ జరుగలేదని, ఈ మేరకు ఆయా ఇంటి యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీలు జరుగుతుండటంతో పట్టణ ప్రజలు భయబ్రాంతులకు గురౌతున్నారు. పోలీసులు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి పూర్తి స్థాయి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## వరికోతల యంత్రాల కిరాయి భారం

(మొదటి పేజీ తరువాయి..)

### యంత్రాల అద్దెలకు భారీగా ఖర్చు...

వరికోతల కోసం అన్నదాతలు యంత్రాలపైనే ఆధారపడుతున్నాయి. డీజిల్; పెట్రోలును కారణంగా చూపుతూ వరికోత యంత్రాల యజమానులు ధరలను పెంచుతున్నారరు. గత వర్షాకాలం వరికోతలు చేసే టూ వీలర్ హార్వెస్టర్ యంత్రానికి గంటకు రూ.1800 ఉండగా ఇప్పుడు రూ.2వేలకు పెంచారు. టూవీలర్ యంత్రం 50నిమిషాల నుంచి ఒక గంటలో ఎకరం వరికోస్తుందని అంచనా. ఫోర్ వీలర్ యంత్రానికి గతంలో గంటకు రూ.2500చొప్పున తీసుకోగా ఇప్పుడు ఆ ధరను రూ.2700కు పెంచారు. తడినేలలు, నీటితో ఉన్న కమతాల్లో వరిని కోసేందుకు ట్రాక్ యంత్రా(చైన్)నికి గత వర్షాకాలంలో ఒక గంటకు రూ.3వేలు ఉండగా ఇప్పుడు రూ.3200 చేశారు. దిగుబాటు నేలల్లో యంత్రాలు కూరుకుపోతే వేగంగా ముందుకు కదలక వరికోతకు సమయం ఎక్కువ పడుతుందని రైతులు చెబుతున్నారు. వరికోత యంత్రాల అద్దె, ధాన్యాన్ని ట్రాక్టర్లతో తరలించేందుకు రవాణా చార్జీలు తడిసిమోపెడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశుగ్రాసం సేకరణలో భాగంగా ఎండుగడ్డిని కట్ట కట్టేందుకు బేలర్ యాంత్రాలు, గడ్డి రవాణాకు ట్రాక్టర్ చార్జీలను యజమానులు పెంచుతున్నారని అంటున్నారు. ట్రాక్ యంత్రాలతో వరిని కోయడం వల్ల పశుగ్రాసం పనికిరాకుండా పోయే అవకాశం ఉందని చెబుతున్నారు.

### 16క్వింటాళ్లయినా వచ్చే పరిస్థితి లేదు...

నేను ఈ యాసంగి సీజన్‌లో మూడెకరాల్లో వరిపంట సాగుచేశానని కనగల్ మండలానికి చెందిన యువ రైతు సునీల్ అన్నారు. పైరకు తెగుళ్ల సోకడంతోపాటు ఇటీవల కురిసిన వడగళ్ల వర్షానికి పూర్తిగా దెబ్బతింది. గింజ పాలుపోసుకోక తాలుగా మారింది. తాలువల్ల పొలమంతా తెల్లగా కనిపిస్తోంది. గత వానాకాలంలో ఎకరానికి 32 క్వింటాళ్ల దిగుబడి సాధించా. ఇప్పుడు కనీసం 16 క్వింటాళ్లయినా చేతికందే పరిస్థితి కనిపించడం లేదు. వరికోతలకు యంత్రాల ధరలను పెంచితే నాకు మిగిలేది అంతంతమాత్రమే.

### పురుగుమందులకు అధిక ఖర్చు..

నాకున్న రెండెకరాల్లో వరిపంట వేశానని గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మొగిపురుగు, ఆకుమచ్చ తెగులు సోకిందని తిప్పర్తి మండలానికి చెందిన రైతు సత్యనారయణ అన్నారు. నాలుగుసార్లు పురుగు మందులను పిచికారి చేశా. తెగులు అదుపులోకి రాలేదు. వడగళ్ల వర్షానికి పంట దెబ్బతింది. తెగుళ్లు, వడగళ్ల ప్రభావం ఇప్పుడు తీవ్రంగా కనిపిస్తోంది. పంట యాజమాన్యంలో ఇప్పటికే భారీగా ఖర్చు చేశా. ఇప్పుడు వరికోత యంత్రాల యజమానులు ధరలను పెంచితేమరింత నష్టపోతా. ప్రభుత్వం ఉపాధి హామీపథకాన్ని వ్యవసాయానికి వర్తింపచేయాలన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు తీసుకువచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని వట్టిమర్తి, నేరడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సోమవారం తనిఖీ చేశారు. వ్యవసాయ అధికారులు తేమ శాతం పరిశీలించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. రైతులు ధాన్యంలో తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. రైతుల ఆధార్‌కు ఫోన్ నెంబర్‌ను అనుసంధానం చేయించుకునేలా ఏఈవోలు అవగాహన కల్పించి ఓటిపి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం, ధాన్యం తీసుకువచ్చిన రైతుల సంఖ్యతో పాటు పలు విషయాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, ఎం. నాగేశ్వరరావు, జిల్లా ఇంచార్జి సహాయఅధికారి శ్రీనివాస్, నాయబ్ తహసీల్దార్ రాగ్యానాయక్ పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం

(మొదటి పేజీ తరువాయి..)

నమ్మకం కలిగించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహారిం చాలన్నారు. భాదితుల ప్రతి ఫిర్యాధును నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

### -అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త :**

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డీ.శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 38 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో రెవెన్యూ శాఖ 27, పంచాయతీ శాఖ 3, నీటిపారుదల శాఖ 3, సహకార శాఖ, అటవీ శాఖ, మత్స్యశాఖ, పోలీసు శాఖ, పశు సంవర్థక శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరాచారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సరదా ఈత... మిగల్చొద్దు తల్లిదండ్రులకు గుండెకోత

## సెలవుల్లో జాగ్రత్తగా నేర్చుకుందాం

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

పిల్లలకు సరదా... చెరువు, కుంట, బావి, ఇలా నీటి వనరు కనిపిస్తే చాలు వారి మనసు అటువైపు లాగుతుంది. ప్రస్తుతం ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు సెలవులు రావడంతో ఈత కొట్టడానికి ఉత్సాహం చూపుతున్నారు. ఈ సరదా ప్రాణాల మీదకు తెస్తోంది. తల్లిదండ్రులకు గుండెకోత మిగులుస్తుంది. నగరాలు, పట్టణాల్లోనైతే ఈత కొలనులు అందుబాటులో ఉంటాయి. అక్కడ శిక్షకులూ ఉంటారు. పెద్దలూ తోడొస్తారు. గ్రామాల్లో, తండాల్లో ఇలాంటి పరిస్థితి ఉండదు. నేర్చుకోవాలనే తొందరలో సరైన జాగ్రత్తలు తీసుకోకుండా నీళ్లలోకి దూకుతున్నారు. ప్రాణాలకు మీదకు కొనితెచ్చుకుంటున్నారు. ఈత కొట్టడానికి వెళ్లే పిల్లలను తల్లిదండ్రులు ఒక కంట కనిపెడుతుండాలి. లేని పక్షంలో మిగిలేది కడుపుకోతే.

**ఈ జాగ్రత్తలు తీసుకుందాం:**

నీటిలో మునుగుతున్న వారిని రక్షించాలంటే ముందు రక్షించే వ్యక్తికి పూర్తి స్థాయిలో ఈత వచ్చి ఉండాలి. రక్షించే క్రమంలో తలవెంట్రుకలు, ఒంటి మీద ఉండే దుస్తులను పట్టుకుని బయటకు లాగడానికి ప్రయత్నించాలి. నీట మునుగుతున్న వారిని తాడు, చీర, పెద్ద కర్ర అందించి బయటకు తీయడంతో ప్రాణం కాపాడే వీలుంటుందని గ్రహించండి. సురక్షితంగా బయటపడిన వారిని ప్రథమ చికిత్స అందించి సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

**కనిపించని హెచ్చరిక బోర్డులు:**

నీటిలో మునిగి చనిపోతున్న పిల్లల్లో ఈత రాని వారే అధికం. గతంలో చెరువులు, కుంటలు, ప్రమాదకర నీటి వనరుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసే వారు. ఇప్పుడు అలాంటివి కనిపించడం లేదు. అందుకే మన జాగ్రత్తల్లో మనం ఉండాలి. వీలైతే శిక్షకుడి తోడు పంపాలి. లేదా స్వయంగా మనం వెళ్లాలి.

**నీటి తొట్టెలను కప్పి ఉంచండి:**

2023 ఆధార్ గణాంకాల ప్రకారం జిల్లా జనాభా 48,82,481. వీరిలో 80 శాతం మంది నివసించే ఇళ్లల్లో నీటి తొట్టెల వాడకం ఉంది. ఇవి ఆవాస ప్రాంగణంలోనే ఉండడం చేత తరుచూ పిల్లలు అందులోకి ప్రమాదవశాత్తు జారి మృత్యువాత పడుతున్నారు. తల్లిదండ్రుల నిర్లక్ష్యంతోనే పిల్లల మరణాలు సంభవిస్తున్నాయి. నీటి తొట్టెలను కప్పి ఉంచాలి.

**ప్రయోజనాలు బోలెడు:**

క్రమం తప్పకుండా ఈత కొడితే ఆకలి, చురుకుదనం, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. రక్త ప్రసరణ, శ్వాస ప్రక్రియ బాగుంటుంది. చిన్నారుల శారీరక ఎదుగుదలకు దోహదపడుతుంది. శరీరంలో కొవ్వును కరిగించి బరువు తగ్గిస్తుంది. ఒత్తిడి నుండి ఉపశమనం పొందే వీలు కలుగుతుంది. మానసిక ప్రశాంతతో పాటు ఆత్మస్థైర్యం పెంపొందుతుంది. రోజుకు కనీసం 30 నిమిషాలకు తగ్గకుండా ఈత సాధన చేస్తే 270 క్యాలరీలు ఖర్చవుతాయి. కీళ్లు, కండరాలు, నరాలు బలోపేతం అవుతాయి.

**పరిమిత సంఖ్యలో ఈత కొలనులు:**

ఈత నేర్చుకుంటే శరీరంలో రక్తప్రసరణ మెరుగవుతుంది. ఆరోగ్యంతో ఆటల పోటీల్లో పాల్గొనేందుకు ఎంతగానో దోహదం చేస్తుంది. జిల్లా కేంద్రాలు, నగరాలు, ప్రధాన అపార్టుమెంట్లలో ఈత కొలనులు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి.

**అప్రమత్తతే ముఖ్యం:**

ఈత రాని వారు చెరువులు, కుంటలు, వ్యవసాయ బావులు, క్వారీల్లోని గుంతల వద్దకు వెళ్లవద్దు. పూడికతీత పనులు జరిగిన నీటి వనరుల దరిదాపుల్లోకి వెళ్లకపోవడం అన్ని విధాలా శ్రేయస్కరం. స్నేహితులతో కలిసి వెళ్లినప్పుడు పందేలు కాయవద్దు. పై నుండి దూకడం, చాలాసేపు నీటిలో ఉండడం తదితర వాటికి దూరంగా ఉండాలి. చెవులకు ఇయర్ ప్లగ్స్, కళ్లకు అద్దాలు, జుట్టు తడవకుండా టోపీ ధరించాలి.

## గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా :జడ్పీటీసీ శోభరాణి

పెద్దఅడిశర్లపల్లి,ఏప్రిల్17,ప్రభాతవార్త:



మండలంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జడ్పీఫ్లోర్ లీడర్ జడ్పీటీసీ అలుగుబెల్లి శోభరాణిఏ.విరెడ్డి అన్నారు.సోమవారం నాడు మండల కేంద్రంలో మురికి కాలువ నిర్మాణ పనులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిఏపల్లి ఎంపిటీసీ నిధుల నుండి మంజూరైన 3 లక్షల రూపాయలతో గ్రామాలలోని మురికి కాలువ నిర్మాణాల పనుల కోసం నిధులు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు.మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అలుగుబెల్లి ఏ.వి.రెడ్డి,ఎంపిటీసీ పిల్లి సత్యాశ్రీయాదగిరి,కాంగ్రెస్పార్టీ మండల అధ్యక్షులు ఎల్లయ్య,ఉప సర్పంచ్ సుప్రీత శ్రీనివాస్, ఎంపిటీసీలు మదుసుదన్‌రెడ్డి, సునితగోవర్ధన్‌గౌడ్, నారాయణ,మాజీ సర్పంచ్ పల్లె సత్యనారాయణగౌడ్,ఘనపురం శంకర్, నాయకులు పోతెం సహదేవుడు,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆమటి శివ,పేర్ల కొండల్, జెల్ల బుచ్చయ్య, నరేందర్,పేర్ల నగేష్, శ్రీను, శ్రీరాంనాయక్, దుర్గేష్, రామచెంద్రం తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని కొండపాకోనిగూడెం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మునబోయిన మల్లేష్, చెర్వుగట్టు మాజి డైరెక్టర్ మేక వెంకట్ రెడ్డి, చిన్ననారాయణపురం సర్పంచ్ కొత్త నర్సింహ, అలుగుబెల్లి సత్తిరెడ్డి, వార్డు సభ్యులు పరమేష్, భీష్మాచారి, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగనుప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**-నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ**

**-ఆర్డీవో భూపాల్‌రెడ్డి**

భువనగిరి, ప్రభాతవార్త :

అత్యంత భక్తి శ్రద్ధలతో 30 రోజుల పాటు ఉపవాసా దీక్షలు పాటిస్తున్న ముస్లింలు రంజాన్ పండుగను అత్యంత ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భువనగిరి ఆర్డీవో ఎంపీ భూపాల్‌రెడ్డి అన్నారు. మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు, వక్ఫ్ బోర్డు ఆఫీషియల్ మెంబర్ ఎండీ ఇంతియాజ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఏఎంఆర్ షాదీ ఖానా ఆవరణలో పట్టణంలోని నిరుపేద ముస్లింలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ .. ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏటా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ స్థానికంగా ఉంటూ పేదల సంక్షేమానికి చేస్తున్న కృషిని నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ఎం.డీ ఇంతియాజ్, జిల్లా ఉపాధ్యక్షులు యండీ ఇస్తియాక్, స్టేట్ పీఆర్వో ఇశత్ జహన్‌లను అభినందించారు.అలాగే కరోనా కాలంలో కూడా ఆక్సిజన్ సిలిండర్‌లతో పాటు ఇతర సేవా కార్యక్రమాలు చేశారని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. స్వచ్ఛందంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వారికి తాను ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. ఈ సందర్భంగాను నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ సభ్యులు ఆర్డీవోను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఇంతియాజ్ మాట్లాడుతూ .. రంజాన్




మాసాన్ని పురస్కరించుకుని మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారి సహకారంతో పట్టణంలోని 200ల ముస్లిం కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1500లు విలువ చేసే సుమారు నిత్యావసర సరుకులు రెవెన్యూ డివిజనల్ అధికారి చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. సకాలంలో నిత్యావసర సరుకులు అందని అర్హులైన వారు నిరాశ పడవద్దని, త్వరలో వారికి కూడా నిత్యావసర సరుకులు అందేలా తప్పకుండా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. పవిత్రమైన రంజాన్ మాసంలో పేదలను గుర్తించి వారికి తమకు తోచిన సహాయం అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. తమపై ఎంతో నమ్మకం ఉంచి ప్రతి ఏటా నిత్యావసర సరుకులు పంపిణీకి స్వచ్ఛందంగా సహకరిస్తున్న మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారికి ఇంతియాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నేతలు, జర్నలిస్టులు మహ్మద్ రఫీ, మహ్మద్ షానూర్‌బాబా, రేయ్యాన్, వసీం, తదితరులు పాల్గొన్నారు.

## పిఏపల్లి మండలాన్ని ఆదర్శమండలంగా అభివృద్ధి చేస్తాము

**-దాన్యం కొనుగోలు కేంద్రంలో మౌలిక సదుపాయలు ఏర్పాటు చేయాలి**

**-ఎమ్మెల్యే రవీందర్‌కుమార్**



పెద్దఅడిశర్లపల్లి,ఏప్రిల్17,ప్రభాతవార్త:

పిఏపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నానని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు.సోమవారం నాడు మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో మండలంలో నీటి ఎద్దడినివారణకు మిషన్ భగీరథ నీరు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.రైతులు పొలాల వద్దనే దాన్యాన్ని ఆరపెట్టుకొని తేమ శాతం 17 వచ్చే విధంగా చేసుకొని దాన్యాన్ని ఐకెపి కేంద్రాలకు తీసుకరావాలని అన్నారు,నాణ్యతతో కూడిన ధాన్యం తీసుకొచ్చి నిర్వాహకులకు సహకరించాలని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయల కల్పన కృషి చేస్తానని ఆయన తెలిపారు,అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఆయన కోరారు.అధికారులు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమా పథకాలు ప్రజలు చేరవేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు,రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పిఏపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మ,ఎంపిడివో మోహన్‌రెడ్డి,తహసీల్దార్ లాల్‌బహుదూర్‌శాస్త్రి,మండల అధికారులు,అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి దిక్సూచి లాంటిది: ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్

**తుంగతుర్తి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశానికి దిక్సూచిలా ఉన్నాయని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మీ చెక్కులతో పాటు పేద ముస్లింలకు రంజాన్ దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మీ పథకం వల్ల పేదింటి ఆడపడుచులకు వరంగా మారిందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కులాలకు, మతాలకు తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ దీపిక యుగంధర్‌రావు, తాశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ బీమ్‌సింగ్‌నాయక్, ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, మండల సర్పంచుల పోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, నాయకులు గుండగాని రాములుగౌడ్, దొంగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నిరసన

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**



మండలంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమని పర్మినెంట్ చెయ్యాలని రాష్ట్ర పిలుపు మేరకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో మండల జూనియర్ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు దారావత్ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4 సంవత్సరాల ప్రొబిషన్ కాలం పూర్తి కాగానే తమను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చిదని హామీ మేరకు ఎటువంటి ప్రకటన చెయ్యకపోవడంతో పాటు వేతనాలు కూడా ప్రతి మూడు నెలలకు అందించడంతో కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం హామీ నెరవేర్చాలని విధులు నిర్వహిస్తూనే భోజన విరామ సమయంలో నిరసన తెలిపామని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు శ్రవణ్‌కుమార్, క్రిష్ణ వేణు, రమేష్‌నాయక్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి: ఎంపీపీ మరల స్వర్ణలత చంద్రారెడ్డి

**ఆత్మకూర్ఎస్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**



వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఎంపీపీ మల్ల స్వర్ణలత చంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అధికారులు ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించడం లేదంటూ ప్రజా ప్రతినిధులు అగౌరవ పరుస్తున్నారని ఇస్తాలపురం సర్పంచ్ తూడి లావణ్య సభ దృషికి తీసుకొచ్చారు. అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన భోజనం అందించాలని వారన్నారు. సచివాలయానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరును నామకరణం చేసినందుకు, హైదరాబాద నడిబొడ్డులో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి జగదీష్‌రెడ్డి దత్తత గ్రామం ఏపూర్‌కు జాతీయ అవార్డు లభించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ సభ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నేరెళ్ల వెంకన్న, ఎంపీడీఓ మన్సూర్ నాయక్, తాసిల్దార్ పుష్ప, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగారెడ్డిపాలెం సంఘబంధం చీచీనూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులురాలుగా రాయి శైలజ

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామానికి చెందిన మహిళా పొదుపు సంఘాల సంఘబంధం నూతన కమిటీని సీసీ సైదులు ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా అధ్యక్షురాలుగా రాయి శైలజ, ఉపాధ్యక్షురాలుగా కంచర్ల లలిత, కార్యదర్శిగా రౌతు శంతమ్మ, కోశాదికారిగా గుణగంటి చంద్రకళ, సంయుక్త కార్యదర్శిగా దాసరి ఉమ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ పొదుపు సంఘాల బలో పేతం కోసం కృసి చేస్తామని తన ఎన్నిక పట్ల సహకరించిన మహిళలకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల లీడర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ నెమ్మాది బిక్షం

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర రైతుల కోసం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పిటీసీ మామిడి అనిత అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనంతారం, నారాయణ గూడెం, నాగులపాటి అన్నారం, అన్నారం(బ్రిడ్జి), నాగుల పహాడ్ గ్రామాలకు సంబంధించిన సమీకృత కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని తెలిపారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**శాలిగౌరారం 17 ప్రభాతవార్త**



రైతు సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నాడని శాలిగౌరారం మండల రైతు బంధు అధ్యక్షులు, గురజాల సర్పంచ్ గుండా శ్రీనివాస్ అన్నారు. గురజాల గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని ఏపిఎం జానకితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుల ధాన్యాన్ని ఆరబెట్టుకోని కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నక్క శంకరమ్మ మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుట్ట భద్రయ్య, పొన్నెబోయిన వెంకన్న, కమలాకర్, వెంకన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌కు అభినందనలు

**శాలిగౌరారం 17 ప్రభాతవార్త**



ఇటీవల తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను శాలిగౌరారం మండల కేంద్రానికి చెందిన కురుమ సంఘం రాష్ట్ర నాయకులు జమ్ము నగేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. టూరిజం శాఖను అభివృది వరచాలని నగేష్ ఆకాంక్షించారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**శాలిగౌరారం 17 ప్రభాతవార్త**



నిరుపేదల కంటి సమస్యలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల రైతు బంధు అధ్యక్షులు, గురజాల గ్రామ సర్పంచ్ గుండా శ్రీనివాస్ కోరారు. సోమవారం మండలంలోని గురజాల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని గుండా శ్రీనివాస్, మండల వైద్యాధికారి వెంకన్నతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కంటి వెలుగు కేంద్రంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి అద్దాలు, మందులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నక్క శంకరమ్మ, మల్లేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుట్ట భద్రయ్య, రైతు బంధు గ్రామ అధ్యక్షులు పొన్నెబోయిన వెంకన్న, మాజీ సర్పంచ్‌లు ననుబోతు అంజయ్య, గూని మల్లయ్య, నాయకులు పనికర కమలాకర్, వెంకన్న, నర్సయ్య, ఏఎన్ఎంలు నాగమణి, నాగమ్మ, ఆశా వర్కర్లు, అంగనివాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు గ్రీన్ గ్రో విద్యార్థులు ఎంపిక

**చిట్యాల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**




జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలకు స్థానిక గ్రీన్ గ్రో పాఠశాల విద్యార్థులు అయిన గంగపురం ప్రవీణ్‌కుమార్, నెక్కంటి సాయి జశ్వంతిలు ఎంపికయ్యారు. ఈ నెల 16న స ంగారెడ్డి జిల్లా విక్టరీ మెమోరియల్ హైస్కూల్ కొత్తపేటలో జరిగిన 33వ జాతీయ స్థాయి త్రోబాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున ఎంపికయ్యారు. మే 12 నుండి 14 వరకు హిమాచల్‌ప్రదేశ్‌లోని ఉన్నల్ లో జరిగే త్రోబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొననున్నారు. పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోలా గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము విద్యార్థులను అభినందించారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ బిక్షం, జెడ్‌పీటీసీ అనిత

**పెన్‌పహాడ్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగును గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని దోసపహాడ్ నారాయణగూడెం గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దొంగరి సుధాకర్, మండలి మల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరామ్‌రెడ్డి, ఉపసర్పంచ్ కొండేటి రాంబాబు, పీఏసీయస్ డైరెక్టర్ మేకల శ్రీనివాస్, డాక్టర్లు ప్రియాంక, స్వాతి, నాయకులు మామిడి నాగయ్య, కొండా జానకిరాములు, పొందిలా నాగార్జున, గంగారపు శ్రీనివాస్, నిమ్మల ప్రవీణ్ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 100 పడకల ఆసుపత్రి సాధన కోసం ఆమరణ నిరహార దీక్ష

**స్వచ్ఛంధంగా బంద్ పాటించిన వ్యాపార, వాణిజ్య సముదాయాలు**

**ఆసుపత్రి స్థాయి పెంచే వరకు సమ్మె కొనసాగింపు**



మర్రిగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

నియ౦ంత్ర ణ

మర్రిగూడ మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో ఆమరణ నిరహార దీక్ష చేపట్టారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు టెంట్ వేసి భైటాయించారు. అంతకు ముందు మండల కేంద్రంలో అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వ్యాపార సంస్థలు, వాణిజ్య సముదాయాల నిర్వాహకులు బంద్‌కు సంఘీభావంగా స్వచ్ఛంధంగా దుకాణాలను మూసివేశారు. ఈ సందర్భ ంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం ముందు 100 పడకల ఆసుపత్రి సాధన కోసం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్ది పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడంతో పాటు ప్రమాదాలకు గురైన వారిని రక్షించేందుకు, కుటుంబ



ఆపరేషన్లు చేసేందుకు ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిని అప్‌గ్రేడ్ చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి పెంపు సాధించేంత వరకు ఆమరణ నిరహార దీక్ష కొనసాగిస్తామని పలువురు పేర్కొంటున్నారు. నియోజకవర్గంలోని మర్రిగూడ, నాంపల్లి, చింతపల్లి, మునుగోడు మండలాల ప్రజలకు అందుబాటులో సమీప దూరంలో ఉన్న మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చుతామని మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, వైస్ కట్కూరి వెంకటేష్‌గౌడ్, ఉపసర్పంచ్ గొర్రె అలివేలు నరసింహ, ఎల్వి శర్మ, వీరమళ్ల లోకేష్‌గౌడ్, గుణగంటి వెంకటేష్, ఆయా పార్టీల మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పిట్టల శ్రీనివాస్, వెంకటపేట బాలయ్య, మెండు దీపికారెడ్డి, ముద్దం నరసింహగౌడ్, పగడాల లింగయ్య, ఎండి షర్ఫుద్దీన్, అంజయ్య, ఇబ్రహీం, జమ్ముల వెంకటేష్, నక్క తిరుపతయ్య, రఘు, రాజేందర్‌నాయక్, గోపాల్, పుప్పాల యాదయ్య, దామోదర్, శ్రీను నాయక్, నరసింహ, పగడాల అంజి, ప్రకాష్, గుణగంటి శ్రీరాములు, ప్రజా సంఘాల నాయకులు, మండల ప్రజలు బహుళ సంఖ్యలో పాల్గొన్నారు. ఆమరణ నిరహార దీక్షకు మద్దతుగా మర్రిగూడ పరిసర ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలుపుతున్నారు.

## వీఓఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మర్రిగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఐకెవి వీఓఏల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలో విఓఏలు సిఐటియు ఆధ్వర్యంలో నిరహార దీక్ష చేపట్టారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య నిరహార దీక్షలను ప్రారంభించి మాట్లాడుతూ ఐకెపి వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అదే విధంగా కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని, రూ. 10 లక్షల వరకు సాధారణ భీమా, ఆరోగ్య భీమా సదుపాయం కల్పించాలని, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి నెలా వేతనాలు వీఓఎల ఖాతాల్లో జమ చేయాలని, విఓఏలపై ఆన్‌లైన్ పనులు చేయించకూడదని విఓఏలపై మహిళా సంఘాల ఒత్తిడి అధికంగా ఉన్నందున ఎస్‌హెచ్‌జిలకు విఎల్ఆర్, అభయ హస్తం డబ్బులు చెల్లించాలనే నిర్ణయాన్ని రద్దు చేయాలన్నారు. అర్హులైన విఓఏలను సీసీలుగా గుర్తించి ప్రమోషన్లు కల్పించాలనారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మె చేస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఎల సంఘం మండల అధ్యక్షురాలు రంగినేని చంద్రకళ, ప్రధాన కార్యదర్శి గంట మంజుల, కోశాధికారి పానుగంటి పద్మ, కార్యదర్శి లంకలపల్లి పాపాచారి, ఉపాధ్యక్షుడు ఐతగోని గోపాల్, బుసిరెడ్డి, బరిగల బుగ్గయ్య, యాస మానస, సభినేని కవిత, భీమనపల్లి భారతమ్మ, ఐతగోని సరిత, భాగ్యలక్ష్మీ, కరుణ, కొడాలి కల్పన, ఒ ంపు సుమలత, విజయ, కేతావత్, రజిత, కదారి యాదమ్మ, ఆంగోతు లలిత తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నాంపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని, ప్రభుత ్వం అందించే మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకు రావా లన్నారు. రైతులు వ్యవసాయ కార్యాలయంలో పంట నమోదు ఎంటర్ చేసు కోవాలని, బ్యాంక్ అకౌ ంట్ ఆధార్ లింకు చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ శ్వేత రవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ ఏవిరెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, వైస్ చైర్మన్ దండిగ సత్తయ్య, డైరెక్టర్లు వెంకటిరెడ్డి, అన్నెపాక పార్వతమ్మ, కటిక మంగమ్మ, ఆదిరెడ్డి, సతీష్, సత్య నారాయణ, సీఈవో శ్రీరాములు, ఏఈవో, కోఆప్షన్ సభ్యులు అబ్బాస్, రైతులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

మోతె, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నామావరం గ్రామంలో సిరికొండ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. లక్షలాది రూపాయలు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడంతో తెలంగాణ మరో ధాన్యాగారంగా మారిందని, సంవత్సరంలో రెండు పంటల సాగుకు నీళ్లను ఇస్తున్న ఘనత తమదు ప్రభుత్వానికి దక్కిందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులుయాదవ్, సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు పిట్టల నాగేష్, సర్పంచ్‌లు తండు యాదమ్మ, మల్సూర్, గుండాల గంగులు యాదవ్, బాబు నాయక్, ఎంపీటీసీలు, మిక్కిలినేని సతీష్, సీఈఓ అనంతరెడ్డి, గూని శ్రీను, మధు, తొట్ల సతీష్, శ్రీను, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మర్ల చంద్రారెడ్డి

నిడమనూరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామలింగయ్య, శ్రీనివాసరావు, గోగుల వెంకన్న, మార్కెట్ కార్యదర్శి వేణుధర్, సూపర్‌వైజర్ మౌనిక, రమాదేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జక్కలి ఐలయ్య యాదవ్ నియామకం పట్ల హర్షం

మర్రిగూడ, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

టిటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జక్కలి ఐలయ్యయాదవ్ రెండవసారి నియామకం కావడం హర్షణీయమని టిడిపి రాష్ట్ర నాయకులు పగడాల లింగయ్య పేర్కొన్నారు. మునుగోడు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో టిడిపి బలోపేతానికి ఐలయ్యయాదవ్ చేస్తున్న కృషిని గుర్తించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు మరోమారు ఐలయ్య సేవలను వినియోగించుకునేందుకు గాను ఆయనను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దోమల వెంకటయ్య, పుప్పాల యాదయ్య, అంజయ్య, దేవరకొండ సత్తయ్యలు ఐలయ్య యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి

తుంగతుర్తి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారం భించి మాట్లాడారు. లక్షలాది రూపాయలు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడంతో తెలంగాణ మరో ధాన్యాగారంగా మారిందన్నారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ము కొని మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ భీమ్‌సింగ్, ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీపీ గుండగాని కవితరాములు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, రైతు సేవా సహకార సంఘం సీఈఓ వెంకటేశ్వర్లతో పాటు సొసైటీ డైరెక్టర్లు వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

తుంగతుర్తి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి రెండో విడత గొర్ల పంపిణీ కార్యక్రమం ప్రారం భించిన సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల పంచాయితీ లలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్న యాదవ జాతి ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం కేసీఆర్ గొర్ల పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. యాదవులు గొర్ల పంపిణీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, అన్నారం కొత్తగూడెం, గానుగు బండ, తుంగతుర్తి, తూర్పుగూడెం, వెంపటి గొట్టిపర్తి వెలుగు పల్లి బండ రామారం తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల సబ్సిడీ పథకం వర్తింపచేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు

**ఆలేరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో గొర్ల పెంపకం దారుల జీవనాధారంగా బతుకుతున్న గొర్రెల పెంపకం దారులు సహకార సంఘంలో 2017 నుండి డ్రా తరువాత 2023 వరకు వివిధ సహకార సంఘంలో నూతన సభ్యులుగా చేరిన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 75శాతం గొర్రెల సబ్సీడీ పథకం వారికి కూడా గొర్రెల పథకం వర్తింపచేయాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొర్ల కాపరి సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు, సంఘం కొలనుపాక చైర్మన్ చుక్కల బాలయ్య, గొర్ల సంఘం జిల్లా నాయకులు పత్తి వెంకటేష్, దెయ్యాల సంపత్, కాదూరి నరసింహులు, జూకంటి శ్రీశైలం, కావలి బత్తయ్యయాదవ్, సాయి, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బందికి రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సానిటైజర్ల పంపిణీ

**చౌటుప్పల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**



నిత్యం పట్టణాన్ని శుభ్రం చేసే మున్సిపల్ పారిశుధ్య కార్మికులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డిలు అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చౌటుప్పల్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందికి సమకూర్చిన సానిటైజ్ కిట్లను వారు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు మాస్కులను ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, చౌటుప్పల్ వర్తక సంఘం అధ్యక్షులు మీసం చంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి గోవిందరాజు, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి దేవనాక అంజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికంటి రమేష్, సొసైటీ చౌటుప్పల్ అధ్యక్షులు ఢిల్లీ శంకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ దాసోజు భిక్షమాచారి, ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, కోశాధికారి తూర్పునూరి మల్లేశం, సభ్యులు జెల్లా మురళి, తిరందాసు వెంకన్న, కైరంకొండ వెంకటనర్సయ్య, నాంపల్లి రమేష్, సుక్క సుదర్శన్, గోపనగోని లింగస్వామి తదితరులున్నారు.

# భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బీజేపీ ప్రభుత్వం

**మోతె, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ఆరో పించారు. కేవీపీఎస్ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మనువాదాన్ని మట్టు పెడదాం రాజ్యాంగాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో ఈ నెల 16న సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభమైన జిల్లా జీపు ప్రచార జాతా మోతె మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని మోడీ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఆ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగంలో దళితులకు పొందపరిచిన హక్కులు, చట్టాలు అమలుకు



నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ అడుగుజాడల్లో నడుస్తున్న మోడీ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా పాలన చేస్తూ రిజర్వేషన్ తొలగించాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. మనువాదాన్ని మట్టు బెట్టే రాజ్యాంగ రక్షణ కోసం జరిగే పోరాటాలలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ యాత్ర విజయవంతానికి వ్యవసాయ కార్మిక సంఘంగా సంపూర్ణ మద్దతును సంఘీబావాన్ని తెలియ జేసు న్నామన్నారు. సీఐటీయు మండల కన్వీనర్ కాంపాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చల కూర రాం బాబు, సీఐటీయు సీనియర్ నాయకులు గుంటగాని యేసు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కిన్నెర పోతయ్య, డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి బూడిద లింగయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు, డీవైఎఫ్ఐ డసీనియర్ నాయకులు కొమ్ము క్రాంతికుమార్, కేవీపీఎస్ మండల నాయకులు దోసపాటి వెంకన్న, ప్రజానాట్య మండలి కళాకారులు పిండిగా గోపి, శ్రీను, రమేష్, మల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే టిడిపి లక్ష్యం : అయిలయ్య యాదవ్

**చౌటుప్పల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా టిడిపి ఆవిర్భవించిందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ అన్నారు. ఇటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీలోని లింగారెడ్డిగూడెంలో టిడిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింకి వెళ్లి టిడిపి ఆవిర్భావ లక్ష్యం, ప్రజలకు గత టిడిపి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు తదితరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బడుగు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు నల్ల పర్వతాలు, మున్సిపల్ కమిటీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి



మల్లారెడ్డి, చిలువేరు నర్సింహా, మారగోని అశోక్, తోర్పునూరి శ్రీనివాస్, తడక కోటేశ్వర్, బోదుల గణేష్, గుర్రం నర్సింహా, సుంకబోని దాసు, చిందం కృష్ణ, చెరుకు అశోక్, ఉపేందర్‌చారి, బోదుల శంకరయ్య, కూరుళ్ల బ్రహ్మచారి, బోదుల దీపక్, సాయి, కొయ్యడ వెంకటేశం తదితరులున్నారు.

# మోడీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : గూడూరు

**బీబీనగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

కేంద్రంలోని మోడీ సర్కార్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపిని మరింత బలోపేతం చేసేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, శక్తి కేంద్రం విస్తారక్ గూడూరు నారాయణరెడ్డి పిలుపు నిచ్చారు. మండలంలోని రాఘవాపూర్ శక్తి కేంద్రం పరిధిలో బిజెపి బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమం శక్తి కేంద్రం కో-ఆర్డినేటర్ పోతోళ్ల శ్యామ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి కార్యకర్త బూతు స్థాయిలో పని విభజన చేసుకుని ముందుకు వెళ్లితే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ప్రతి



కార్యకర్త బూత్ స్థాయిలో అంకిత భావంతో పనిచేయాలన్నారు. అనంతరం బూతు స్థాయి ప్రతి నిధులను అభినందించారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్వంటి జంగారెడ్డి, గూడూరు నరోత్తంరెడ్డి, దొంతిరెడ్డి జగన్ మోహన్‌రెడ్డి, సతీష్ నాయక్, రక్షని కృష్ణ, అంబటి చంద్రయ్య, మేకల ఆంజనేయులు, బుయ్య సంతోష్ గౌడ్, బండారి వెంకటస్వామి, సిద్దగోని శ్రీకాంత్, పాములపర్తి కృష్ణచారి, కొమ్ము మల్లేశం, మూర్తిగాళ్ల రమేష్, రక్షని మల్లేశం, కొర్ని చంద్రయ్య, పొట్ట కృష్ణ, అంబటి రాజయ్య, ఎన్. పాండు, కొర్ని పాండు, అంబటి జంగయ్య, బండారి శ్రీనివాస్, మేకల మల్లేశం, అంబటి నగేష్, తోర్పునూరి రవి, సిద్దగోని పాండు, సిద్దగోని యాదగిరి, దొంతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మధు యాదవ్, గొలనుకొండ పురుషోత్తమ్, రవితేజ, పూర్ణ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి : ఆకుల

**సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. నారాయణపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏపూరి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ నాయకుల సమావేశంలో ఆయన సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ బలపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో చల్లమల్ల కృష్ణారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడాలన్నారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై మొదటి సారి మండలానికి వచ్చిన ఇంద్రసేనారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ



సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, సీనియర్ నాయకులు రాసమల్ల యాదయ్య, ఎండి.అక్బర్ అలీ, బిసి సెల్ అధ్యక్షులు రతిపల్లి యాదయ్య, ఐతరాజు చంద్రయ్య, గూడూరు వెంకటరెడ్డి, జక్కర్తి సత్తయ్య, జింకల మారయ్య, ఎర్ర వెంకటేశం, బిట్టు సత్తయ్య, రాచకొండ రమేష్, మినుగు గోపాల్, చాపల నర్సింహా, గుత్తా రవీందర్‌రెడ్డి, జక్కిడి చంద్రారెడ్డి, కురుమిద్దె గోపాల్, సుర్వి ముత్యాలు, కేశని గోపాల్, నల్లబోతు సురేష్, అశోక్, యాదయ్య, పొట్ట వెంకటేశం, లింగస్వామి, రమేష్, వినోద్, కృష్ణ, సత్యం, నరేందర్, యాదగిరి, గోవర్ధన్, రఘు, శ్రీనివాస్, శంకరయ్య, రాజు, సత్తయ్య, సుధాకర్, జంగయ్య, మల్లారెడ్డి, మస్తాఫా, సోమయ్య, గోపాల్, లింగస్వామి, నర్సింహా, ముత్తయ్య, వెంకటేశం, శ్రీశైలం, విజయ్, నర్సింహా, వెంకటేశం తదితరులున్నారు.

## ఆకస్మికంగా కంటి వెలుగు శిబిరం తనిఖీ

**భువనగిరి ప్రభాతవార్త :**



భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా.ప్రశాంత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంపు నిర్వహణ క్యాంపు పనితీరును పరిశీలించారు. అంధత్వ నివారణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. తదుపరి కంటి వెలుగు శిబిరానికి వచ్చిన ప్రజలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ కాంచన, తులసీ సురేష్, సునీత, సాయిప్రసన్న, సుగుణ, ఆశ కార్యకర్తలు మంగమ్మ, సంధ్య, స్వప్న, విజయ పాల్గొన్నారు.

## క్రీడలతో యువత స్నేహభావాన్ని పెంపొందించుకోవాలి

### : సర్పంచు మొరిగాడి బాలమల్లేశంగౌడ్

*బీబీనగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



క్రీడలతో యువత స్నేహభావాన్ని పెంపొదంఇంచుకోవాలని జైనపల్లి సర్పంచు మొరిగాడి బాల మల్లేశంగౌడ్ అన్నారు. జైనపల్లి గ్రామంలో యువ కులు సంఘటితమై ఏర్పాటు చేసుకున్న జైనపల్లి ప్రీమియర్ లీగ్(బిపిఎస్) గ్రామస్థాయి క్రికెట్ పోటీల్లో భాగంగా మొరిగాడి రాజేష్ నేతృత్వంలోని ఎల్ల కింగ్స్ నక్కిర్తి రాజు నేతృత్వంలోని బ్లూల్ తాండర్స జట్లు ఫైనల్స్‌లో తలపడగా బ్లూ తాండర్స్ విజయం సాధించి జెపిఎల్ సిరిస్‌ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో యువత ప్రత్యేక గుర్తింపు సాధించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొంది స్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు నక్కిర్తి రమేష్, మాజీ సర్పంచు తంతరపల్లి అంజయ్యగౌడ్, నాయకులు కడారి జగదీష్, సోం శ్రీనివాస్, నక్కిర్తి గణేష్, దూడల మధుగౌడ్, అమరేందర్‌రెడ్డి, పోచెట్టి గౌడ్, కుమార్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, మహేష్, శ్రీకాంత్, శివ, క్రీడాకారులు తదితరులున్నారు.

## సమన్వయంతోనే గ్రామాల అభివృద్ధి

### ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

*నూతనకల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:*




అధికారులు ప్రజాప్రతినిదులు సమన్వయంతోనో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగేందర్‌రావులు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కళావతి అధ్యక్షతన నిర్వహించిన సర్వ సబ్య సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు ప్రజా ప్రతినిదులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. వేసవిలో గ్రామా ల్లో తాగునీటి సమస్యలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యలపై 19న ప్రత్యేక కోర్టు

*ఆలేరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:*

తెలంగాణ సాదారణ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ఆపరేషన్ సర్కిల్, యాదాద్రి భువనగిరి విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, మోటకొండూర్ మండలానికి చెందిన విద్యుత్ వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యలపై నియోజకవర్గ కేంద్రంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో ఈ నెల 19వ తేదీన ఉదయం 11 గంటల నుండి, మధ్యాహ్నం 1: 30 గంటల వరకు ప్రత్యేక కోర్టు నిర్వహించబడుతుందని, ఆలేరు సబ్ డివిజన్ ఏడి, జి సూర్యనాయక్, మండల కేంద్రంలో సోమవారం విద్యుత్ వినియోగదారులకు ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న వినియోగదారుల కేసులకి పరిష్కారం చూపబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 17 ప్రభాతవార్త*



మండలంలోని చౌడంపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ దుబ్బ మధు సోమవారం ప్రారంభించారు. రైతులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఎస్ఆర్ వెంకటేశ్వర్లు జయలక్ష్మి, ఉపసర్పంచ్ , గ్రామస్థులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మునుగోడు సమగ్రాభివృద్ధికై సిపిఐ పాదయాత్ర : నెల్లికంటి సత్యం

*చౌటుప్పల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



మునుగోడు నియోజకవర్గ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ఏప్రిల్ 20 నుంచి మే 5వ తేదీ వరకు సిపిఐ ఆధ్వర్యంలో నియోజవకర్గ వ్యాప ్తంగా పాదయాత్రలను నిర్వహించడం జరుగుతుందని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, మునుగోడు నియోజవకర్గ ఇంచార్జీ నెల్లికంటి సత్యం అన్నారు. స్థానిక సిపిఐ పార్టీ కార్యాయంలో సోమవారం సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు దీర్ఘకాలికంగా ఉద్యమించి సాధించుకున్న ఎస్ఎల్‌బిసి సొరంగ పథకం, డిండీ లిఫ్టు పథకం కృష్ణా జలాల వాటా తేల్చకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన రూ.లక్ష లోపు పంట రుణాలు, ఇండ్లు లేని ఇంటి స్థలాలు, పేదలందరికి సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. చౌటుప్పల్‌లో ప్రారంభించే పాదయాత్రకు అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ సంయుక్త కార్యదర్శి ఉడుత రామలింగం, పిల్లి శంకర్, బద్దుల సుధాకర్ యాదవ్, రొండి నర్సింహా, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య తదితరులున్నారు.

## అవమానపర్చిన అధికారులపై కలెక్టర్‌కు సర్పంచు ఫిర్యాదు

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



ఇటీవల హైద్రాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం అదికారికంగా నిర్వహించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నారాయణపురం సర్పంచు సికిలమెట్ల శ్రీహరిని ఆహ్వాన జాబితాలో కుట్ర పూరితంగా తీసివేసిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం నారాయణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచు సికిలమెట్ల శ్రీహరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది నాయకులు కుట్ర పూరితంగా వ్యవహారించి బిసి సామాజిక వర్గానికి చెందిన తనను రాజకీయంగా ఎదుర్కొలేక అధికారులను అడ్డుపెట్టుకుని తనను అవమానపర్చారన్నారు. తనకు జరిగిన అవమానంకు కారణమైన అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తెలంగాణ భిటం, ముందుగుల సతీష్, ఉప్పల రాజయ్య, చిలువేరు శంకర్, వీడెం సాయికిషోర్, గొల్లూరి గణేష్ సాగర్, డా॥లింగస్వామి, అంతటి ఇస్తారి, సికిలమెట్ల ప్రభాకర్, మందుగుల సాయికిరణ్, ఏలె భాస్కర్, వలిగొండ యాదయ్య, చిలువేరు శ్రీశైలం తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ

*నూతనకల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:*



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్‌పీటీసీ కందాల దామోదర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎడవల్లి, తాళ్లసింగారం, సోమ్ల తండా టిక్యా తండాలలో ఏర్పాటు చేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి

*నకిరేకల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:*



ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం తాటికల్ సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఓగోడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ పల్లిరెడ్డి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో మన రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి దాన్యం గింజను కొనుగోలుచేస్తుంది. యాసంగిలో వరి ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ జగన్ గ్రామ సర్పంచ్ ఎంపిటిసి మరియు గ్రామ రైతులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*అడవిదేవులపల్లి 17 ప్రభాతవార్త*



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి బాలాజినాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొత్త నందికొండ గ్రామంలో గ్రామ సర్పంచ్ రమావత్ బాలునాయక్‌తో కలిసి ఆయన ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి బాలాజినాయక్ మాట్లాడుతూ రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు మద్దతు ధర పొందాలని అన్నారు. దళారుల చేతిలో మోసపోకుండా గ్రామంలో రైతులు పండిస్తున్న ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలకు తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సేవ్య, ఉప సర్పంచ్ స్వామి, కాటం రామయ్య, బండి శ్రీను, రాథోడ్, మౌలా, శ్రీను, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ స్వశక్తి కరణ అభయాన్స్

*నాగారం 17 ప్రభాతవార్త*



బిజెపి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడం కోసం బూత్ స్వశక్తి కరణ అభయాన్స్ కార్యక్రమాన్ని మొదలుపెట్టినట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య అన్నారు. సోమవారం నాగారం మండల కేంద్రం బూత్ నెంబర్ 260లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెయ్యి మంది సభ్యులతో ఒక బూత్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పని విభజన చేసుకొని పార్టీని బలోపేతం చేయడమే ఈ క్యాక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, సుజాత, రమేష్, సోమేష్, మహేష్, నరేష్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవలపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి - ఎంపిపి

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 17 ప్రభాతవార్త*



ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను అందించే సేవలను ముందుకు తీసుకువెళ్ళాలని నార్కట్‌నల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు జన ఆరోగ్య సమితి చైర పర్సన్ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం నార్టక్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "జన ఆరోగ్య సమితి" మండల స్థాయి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా నిర్వహించు పరీక్షల వివరాలను ప్రజలకు తెలపాలని, టెలిమెడిసిన్ (ఈ సంజీవని) ద్వారా జరిగే చికిత్స వివరాలు ప్రజలకు చేరువకావాలని, దాని కొరకు అందరు కలిసి అంకిత భావంతో పని చేసి అందరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు.ఆసుపత్రిలో అందజేస్తున్న వైద్య ఆరోగ్య సేవలను గురించి అక్కడే ఉన్న రోగులను, గర్భిణీలను అడిగి తెలుసుకున్నారు.ఈ సంజీవని పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని అన్నారు.కార్యక్రమంలో వైద్యాధికారులు డా॥సారాసుల్తానా, డా॥సల్మాసుల్తానా, గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు చిరుమిర్త యాదయ్య, ఐసిడిఎస్ సూపరవైజర్ సరిత, సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు, స్టాఫ్ నర్సులు శైలజ, సీనియర్ అసిస్టెంట్ పి.సురేందర్, పద్మ, చంద్రకళ, లిల్లిగ్రేస్, శ్రీనయ్య సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి

## చిట్యాల, నార్కట్‌పల్లి, నల్లగొండ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

యాసంగి సీజన్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతంచేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయంకు వచ్చిన రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు నిర్వహించాలని అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ చిట్యాల, నార్కట్‌పల్లి, నల్లగొండ మండలాలలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. చిట్యాల మండలం చిట్యాల, వటిమర్తి, నేరెడు గ్రామాలలో, నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం, నల్లగొండ మండలం ఆర్జాలబావి, చందనపల్లి, రెడ్డి కాలనీ గ్రామాలలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి రైతు తీసుకువచ్చిన ధాన్యం వ్యవసాయ విస్తరణ అధికారి తేమ శాతం పరిశీలించి నిర్ణీత తేమశాతం వచ్చిన వెంటనే కొనుగోళ్లు నిర్వహించాలని, ఓపియంఎస్‌లో వివరాలు నమోదు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో హమాలీలు కొరత లేకుండా ఏర్పాటు చేసి లోడింగ్ చేయాలని అన్నారు. ధాన్యం విక్రయంకు తీసుకవచ్చిని వెంటనే ఆన్‌లైన్‌లో రైతు వివరాలు నమోదులో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రైతుల భూమి, ఓటిపి సమస్య వుంటే ముందే పరిష్కరించాలని అన్నారు. ఆన్‌లైన్‌లో రైతు



వివరాలు పరిశీలించి భూమి సమస్య వుంటే వ్యవసాయ విస్తరణ అధికారి భూమి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఆధార్‌తో ఫోన్ నెంబర్‌తో అనుసంధానం జరిగిందా పరిశీలించి రైతులకు అవగాహన కలిగించాలని ఓటిపి సమస్య లేకుండా అనుసంధానం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎంతగా మంది రైతులు ధాన్యం తీసుకువచ్చారు. నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యం ఎంత, కొనుగోలు కేంద్రాల్లో సమస్య తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా పౌర సరఫరాల డియం. నాగేశ్వర్‌రావు, జిల్లా ఇంచార్జి సహకార అధికారి శ్రీనివాస్ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత గొర్రెల యూనిట్‌ల ప్రొక్యూర్‌మెంట్ అధికారులుగా జిల్లా అధికారుల నియామకం

## ప్రొక్యూర్‌మెంట్ అధికారులుగా నియమించిన జిల్లా అధికారులతో అవగాహన సమావేశం నిర్వహించిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

రాష్ట్ర ప్రభుత్వం రొండో విడతగా గొర్రెల పంపిణీ త్వరలో ప్రారంభించనున్నందున జిల్లాలో అధికారులు పూర్తిస్థాయిలో సన్నంద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కార్యాలయంలో రెండవ విడత గొర్రెల పంపిణీ పై జిల్లాస్థాయి అధికారులకు నిర్వహించన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ననుసరించి రెండవ విడత గొర్రెల పంపిణీకి గొర్రెలను కొనుగోలు చేయుటకు జిల్లా స్థాయి అధికారులను నియోజకవర్గం వారీగా ప్రొక్యూర్ మెంట్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. రాష్ట్రంలో రెండవ విడత గొర్రెల పంపిణీకి గొర్రెలను కొనుగోలు చేయుటకు జిల్లా స్థాయి అధికారులను నియోజకవర్గంల వారీగా ప్రొక్యూర్ మెంట్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. జిల్లాలో రెండవ విడత 37,078 మంది లబ్దిదారులకు గొర్రెల యూనిట్‌లు పంపిణీ చేయనున్నట్లు లబ్దిదారుల వివరాలు ఈ లాబ్‌పోర్టల్ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. లబ్దిదారులు చెల్లించవలసిన వాటా ధనం రూ. 43,750 వర్చువల్ అకౌంట్ ద్వారా చెల్లిస్తున్నారని తెలిపారు. జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిటి



గొర్రెల తరలింపుకు వాహనాలు ఏర్పాటు చేస్తుందనిఅన్నారు. కొనుగోలుదారులు, లబ్దిదారులు మధ్య జిల్లా ప్రొక్యూర్‌మెంట్ కమిటి సమన్వయంతో వ్యవహరించాలని అన్నారు. పశు సంవర్ధకశాఖ ద్వారా అవసరమైన అన్నివిధాలా సహాయం అందిస్తుందన్నారు. 20గొర్రెలు, ఒకపొట్టేలు కలిపి ఒక యూనిట్‌గా ప్రొక్యూర్‌మెంట్ చేయవలసి వుంటుందని అన్నారు. మండలంలో అవగాహన సమావేశంలు నిర్వహించినపుడు ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, పశుసంవర్ధకశాఖ ఇంచార్జి జెడి. డా. యాదగిరి, ఏ.డి.డా. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం ద్వారా దరఖాస్తుదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

ప్రజావాణి కార్యక్రమం ద్వారా దరఖాస్తుదారుల నుండి అందిన దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులను సమావేశ పరచి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల ఫిర్యాదులను స్వీకరించి, వారి



సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ శాఖ ధరణి, సర్వే ల్యాండ్ రిమార్క్స్, పించన్‌లు, పంచాయితీరాజ్ ఇతర శాఖలకు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల నుండి అందిన దరఖాస్తులన పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని ఆయా శాకల అధికారులను ఆయన ఆదేశించారు. ఈకార్యక్రమంలో జెడ్‌పి సీఈఓ ఈ ప్రేమ్‌కరణ్‌రెడ్డి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 17 ప్రభాతవార్త*



భార్యా భర్తల కలహాల కారణంగా మనస్థాపానికి గురయి వ్యఇక్త బల వన్మరణం చెందిన సంఘటన ఆదివారం నార్కట్‌పల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాదు జిల్లా షాపూర్ నగర్ గాజుల రామారంకు చెందిన రెడ్డిగట్టు సతీష్ (29) తండ్రి యాదగిరి గత కొంత కాలంగా నార్కట్‌పల్లిలోని హెరిటేజ్ సంస్థలో హెచ్‌ఆర్‌గా పని చేస్తూ నార్కట్‌పల్లిలో తన భార్య నవ్యతో కలిసి నీమనబోయిన నర్సింహ్మా వారి ఇంట్లో కిరాయికి ఉంటున్నారు.భార్యా భర్తల మధ్య వచ్చిన కలహాల కారణంగా మనస్థాపానికి గురై ఆదివారం సాయంత్రం ఇంట్లోనే ఫ్యానుకు ఉరి వేసుకుని మృతి చెందాడు.తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐపి డి.సైదాబాబు ఒక ప్రకటనలో తెలిపారు.వారికి 2 సంవత్సరాల పాప కూడా ఉందని తెలిపారు.

# పల్టీలు కొట్టిన కారు

## ప్రయాణీకులకు గాయాలు

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 17 ప్రభాతవార్త*



ముందు వెళులుతున్న కారు అకస్మాత్తుగా స్పీడ్ తగ్గించడంతో వెనుక ఉన్న కారు ప్రమాదానికి గురయిన సంఘటన సోమవారం నార్కట్‌పల్లి లో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి హైవే కామినేని ఫ్లైఓవర్ వద్ద హైద్రాబాదు నుండి విజయవాడ వెళ్ళే దారిలో ముందున్న కారు అకస్మాత్తుగా వేగం తగ్గించగా వెనుక ఉన్న వాహనం ముందున్న కారును ఢీ కొట్టి మూడు పల్టీలు కొట్టింది.దీంతో కారు ముందు భాగం బాగా పాడైపోయింది.కాగా అందులోని ప్రయాణీకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు, వీరిని చికిత్స నిమిత్తం కామినేని ఆస్పత్రికి తరలించారు.

# నార్కట్‌పల్లిని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతా

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 17 ప్రభాతవార్త*



నార్కట్‌పల్లి పట్టణంలో అన్ని సౌకర్యాలను కల్పించి మోడల్ సిటీగా తీర్చుదిద్దు తానని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమిర్త లింగయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని 5వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఆయనే స్వయంగా పార పట్టుకుని అక్కడ పని చేసేవారిలో ఉత్సాహాన్ని నింపారు.త్వరలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తామని, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 17 ప్రభాతవార్త*



దళారుల బారిన పడకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలని తొండల్‌వాయి సర్పంచ్ బింగి కొండయ్య అన్నారు.సోమవారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో బింగి మహేశ్, బెల్లి స్టాలిన్, చింత సతీష్, గ్రామ నాయకులు , ఐకెపి సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశాలలో నర్సు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

విదేశాలలో నర్సు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్.పద్మ తెలిపారు. గల్ఫ్ దేశాలతో పాటు యునైటెడ్ కింగ్ డమ్‌లో ల్యాబ్ నర్సులు, స్టాఫ్ నర్సు, స్క్రబ్, వార్డు నర్సు పోస్టులకు నర్సింగ్‌లో డిప్లొమా/గ్రాడ్యూయేట్‌తో పాటు 2 సంవత్సరాల అనుభవం కలిగిన అభ్యర్ధులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగలరు. ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులకు మొబైల్ యాప్‌లో నమోదు చేసుకోగలరు. మరిన్ని వివరాలకు 9502894238, 9951884095, 9908830438 నెంబర్లను సంప్రదించగలరు.

# పేదింటి ఆడపిల్లకు కళ్యాణలక్ష్మితో మేలు

*తిరుమలగిరి 17 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కెసిఆర్ అందించే కళ్యాణలక్ష్మి పేదింటి ఆడబిడ్డకు ఎంతో ఉపయోగపడుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో 26 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల పేద ప్రజలకు ఆర్థికసాయం అందే విధంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో ఆడబిడ్డల పెండ్లి చేయడానికి ప్రవేశపెట్టారని చెప్పారు. అన్ని వర్గాలకు ఆసరాగా నిలిచిన ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలతో అన్ని వర్గాల ప్రజలు ఎప్పుడు అండగా నిలవాలని చెప్పారు. రైతుల కోసం రైతు బంధు, రైతు భీమా, సెర్ప్ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు ఏ గ్రేడ్ 2060, బి గ్రేడ్ 2040 మద్దతు ధర అందిస్తూ రైతుల పక్షాన ఉన్నాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో



మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి, మున్సిపల్ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, తహసీల్దార్ రమణరెడ్డి, కళ్యాణ చెక్కుల బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

*తిరుమలగిరి 17 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సోమవారం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మవద్దని తమ ధాన్యాన్ని నేరుగా పిఏసిఎస్, ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించుకోవాలని కోరారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలతో మట్టిపెల్లలు, తాలు, ఎండబెట్టిన ధాన్యాన్ని



తీసుకవచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఏ గ్రేడ్ 2060, బి గ్రేడ్ 2040 పొందాలని ఆయన తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపడోద్దని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతుల పక్షాన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి, మున్సిపల్ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, తహసీల్దార్ రమణరెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, సిఈఓ విజయకృష్ణారెడ్డి, డైరెక్టర్ కిష్టునాయక్, శంకర్, కో ఆప్షన్ మెంబర్ శ్రీధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తాటిపాములలో : పిఏసిఎస్ ఆధ్వర్యంలో తాటిపాముల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని



స్రవంతి సతీష్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ధాన్యం నాణ్యత ప్రమాణాలతో మట్టిపెల్లలు, తాలు, ఎండబెట్టిన ధాన్యాన్ని తీసుకవచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఏ గ్రేడ్ 2060, బి గ్రేడ్ 2040 పొందాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్నేహలత, ఆ గ్రామ సర్పంచ్ ఎర్ర శోభ శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, సిఈఓ విజయకృష్ణారెడ్డి, డైరెక్టర్ కిష్టునాయక్, శంకర్, కందుకూరి లక్ష్మయ్య, అంజయ్య, నాయిని కృష్ణ, చెరుకు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*త్రిపురారం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



యాసంగి సీజన్లో రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాంనాయక్ అన్నారు. త్రిపురారం పాక్స్ ఆధ్వర్యంలో సోమవారం రాగడపలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సేవలో ప్రాథమిక వ్యవసాయసహకార పరపతి సంఘాలు విత్తనాలు మొదలుకొని ఎరువులు ధాన్యం కొనుగోలు వరకు రైతులకు ఉపయోగపడే పలు కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ కొరివి నర్సయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మాదా ధనలక్ష్మి, సర్పంచ్ మంగ్తానాయక్, మాజీ సర్పంచ్ రేపూరి కోటయ్య, నాయకులు మాదా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూలు మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి మీద లేదు



*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 17:*

హాలియా మున్సిపాలిటీ అధికారులకు పనులన మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి మీద లేదని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, 6వ వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం ఓవర్ హెడ్ ట్యాంకు మెట్లు విరిగి శిథిలావస్థలో ఉన్న పట్టించుకోవడం లేదని, మూడు నెలల నుంచి వీధి దీపాలు వెలగక అంధకారం ఏర్పడిందన్నారు. ప్రభుత్వ అధికారులు వివిధ రూపంలో ప్రతి ఇంటికి ఉదయాన్నే వచ్చి పన్నులు వసూలు చేస్తున్నారు కానీ అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి

## మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య

*రామన్నపేట, ఏప్రిల్17 ప్రభాతవార్త*

గ్రామాల్లో ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక జె.పి గార్డెన్‌లో నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధికి బహుమతిగా అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యునిపై పెనుభారం మోపగా, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇవన్నీ గమనించిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనను కోరుకుంటున్నారని, పార్టీ కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని తెలిపారు. అంతకు మునుపు మహిళలు కోలాటాలు ఆడుతూ పార్టీ నాయకులు ర్యాలీగా వేదిక వద్దకు



తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మంచిరాజ్ శరత్‌చందర్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల శేఖర్‌గౌడ్, నాయకులు గుండా జలేందర్‌రెడ్డి, ఎం.డి యూసుఫ్‌జాని, సంగిశెట్టి సాయిబాబ, అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, కోట పుల్లయ్య, గుణగంటి రాజు, తాటిపాముల కిరణ్‌కుమార్, టి.లింగం, గురుకు శివ, సతీష్, మాధవరెడ్డి, అంజయ్య, సింగనబోయిన జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

*రామన్నపేట, ఏప్రిల్17 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. పేద ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న దుస్తులను సోమవారం ఆయన ఎం.పి.డి.వో కార్యాలయంలో వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ సర్వమత సాంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తుందని, వారి ఉన్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత ఒక్క ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ కే దక్కిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు బాగుంటేనే అది మంచి సమాజంగా నిలుస్తుందని నమ్మిన నాయకుడు కే.సీ.ఆరని, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది ఒక్క బీఆరెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.ఇ కన్నెబోయిన జ్యోతి, జెడ్పి.టి.సి పున్న లక్ష్మీజగన్‌మోహన్, సింగిల్‌విండో చైర్మన్ సంధ్యాల భిక్షంరెడ్డి, టీఆరెస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, కార్యదర్శి పోచబోయిన మల్లేశం, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్కా మాధవరెడ్డి, సర్పంచులు పిట్ట కృష్ణారెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, ఉప్పు ప్రకాష్, రేఖ యాదయ్య, ఎం.పి.టీ.సిలు వే మవరం సుధీర్‌బాబు, గొరిగె నర్సింహా, ఎం.డి ఆ మేర్, నాయకులు తది తరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగును ప్రజలు వినియోగించుకోవాలి

తిరుమలగిరి 17 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని బండ్లపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆమె చెప్పారు. 18 సంవత్సరాలు పై బడిన వారు కంటి పరీక్షలు చేయించుకోని అవసరమున్న వారు ప్రభుత్వం అందించే కంటి అద్దాలు, మందులు పొందాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ మెతుకు సోమలక్ష్మి, ఎంపిటిసి జమ్మిలాల్, సిహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, సమతరాణి, లలిత, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు, అంగనివాడి టీచర్, ఆశా



కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న బిల్యానాయక్

చింతపల్లి,17ఏప్రిల్,ప్రభాతవార్త:

చింతపల్లి మండల పరిధిలోగల మోద్గుల మల్లెపల్లి గ్రామంలో కన్నుల పండుగగా నిర్వహిస్తున్న శ్రీసీతారామచంద్రస్వామి జాతర మహోత్సవంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామచంద్రస్వామి ఆశిస్సులతో అందరూ సుఖసంతోషాలతో , ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ జాతర మహోత్సవంలో జిల్లా నలుమూలలనుండి భక్తులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మారలన వెంకటయ్య, పికెమల్లెపల్లి సర్పంచ్ అమర్‌నాథ్‌గౌడ్, పగడాల ఫౌండేషన్ చైర్మన్ పడాల మత్తు, సురిగి జంగయ్యగౌడ్, స్థానిక ఉప సర్పంచ్ చందూరు అంబయ్య, టి.అనంతకుమార్, కాంతిరెడ్డి, శివ, ఆంజనేయులు, కొప్పుల శివ, గడిగ మహేష్, మోతిరాం, రాజునాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు



కిరణ్‌నాయక్, గడిగ లింగం, జైపాల్‌నాయక్, నాగార్జున , సీతా నాయక్, తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

చందంపేట,17ఏప్రిల్,ప్రభాతవార్త:

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చిత్రియాల పిఏసిఎస్ చైర్మన్ జాలె నరసింహారెడ్డి, ఎంపిపి పార్వతి చందునాయక్ అన్నారు. చందంపేట మండలంలోని పోలేపల్లి ఎక్స్ రోడ్డువద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు ధళారులను నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏ గ్రేడ్‌కు రూ. 2060,బి గ్రేడ్‌కు 2040 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. కేంద్రాలకు వచ్చిన దాన్యాన్ని వరుస క్రమంలో కాంటాలు పూర్తి చేయాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి బ్యాంక్ వైస్ చైర్మన్ నేనావత్ లచ్చిరాంనాయక్, కోఆప్షన్ నెంబర్ ఎండి సాదిక్, బ్యాంక్ సిఇవో వేణుగోపాలచారి, డైరెక్టర్లు అంకులు, హేల్ల, సత్తిరెడ్డి,సిబ్బంది ఇలియాస్ ,లక్ష్మయ్య, ఎస్‌కె బాజి, వ్యవసాయ ఆధికారి



మల్లరెడ్డి, ఏఈవో ప్రవీణ్‌కుమార్, పంతులాల్, శంకర్,రాజు, మల్లేష్,శ్రీను, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పలువురి పరామర్శ



త్రిపురారం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన హమాలి రెమడాల వెంకన్న సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. అయన మృతదేహాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ఎంపిటిసి చిలుముల బుచ్చమ్మతో కలిసి పరామర్శించి బాధ్యత కుటుంబానికి రూ.5వేల అర్థిక సహాయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి అందజేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు చిలుముల శ్రీనుతో కలిసి పరార్శించారు. ఈ సందరభంగా అయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పిచారు. బాధిత కుటుంబానికి 10వేల అర్థిక సమాయం అదే విధంగా స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, జంగిలి శ్రీనివాస్, పడిశెల నరేష్, జంగిలి శ్రీనులున్నారు.

# చలివేద్రం ఏర్పాటు

చందంపేట,17ఏప్రిల్,ప్రభాతవార్త:



భారతీయ జనతాపార్టీ చందంపేట మండల ఇన్చార్జ్ , బిజెపి రాష్ట్ర నాయకులు కేతావత్ లాలునాయక్ తెల్దేవరపల్లి గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బాటసారులు, గ్రామ ప్రజలు ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడకుండా వారి దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాత్లావత్ ఆంజనేయులు,మండల నాయకులు వెంకట్, మోతీలాల్ , కిరణ్ ,జింకల శ్రీశైలం, వినోద్, శివ,శంకర్, గ్రామ నాయకులు అజయ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సహజ కాన్పులపై అవగాహన

తిరుమలగిరి 17 ప్రభాతవార్త



తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సహజ కాన్పులపై తిరుమలగిరి వైద్యాధికా ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సహజ కాన్పులపై అవగాహన కల్పించారు. గర్భం దాల్చిన నాలుగో నెల నుండి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల సహజ కాన్పులవుతారని ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సమయంలో వ్యాయామం చేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా వసతులు కల్పిస్తుందని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులైన వారికి కెసిఆర్ కిట్ ఎంతో ఉపయోగంగా ఉంటుందని అదేవిధంగా ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయండి

చండూరు/గట్టుపల,17ఏప్రిల్,ప్రభాతవార్త:



అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయాలని సిపిఎం నల్లగొండ జిల్లా సెక్రెటేరియట్ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. గట్టుపల మండల కేంద్రంలో సోమవారం జరిగిన సిపిఎం గుట్టుపల మండల కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల30న నిర్వహించే అమరవీరుల ససంస్మరణ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం గట్టుపల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటి సభ్యులు పగిళ్ల శ్రీనివాస్, కర్నాటి సుదాకర్, కక్కునూరు నగేష్, ఖమ్మం రాములు, బుట్ట శివకుమార్, అచ్చిని శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు. ,

# వికలాంగులకు ఉచిత బస్‌పాస్‌లు అందజేత

చింతపల్లి,17ఏప్రిల్,ప్రభాతవార్త:



చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామంలో స్థానిక సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ వికలాంగులకు ఉచిత బస్ పాస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మాజి మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్‌నాయక్ వికలాంగుల ప్రయాణ ఇబ్బందులకు గుర్తించి ఉచిత బస్ పాస్‌లను స్వయంగా అందజేయడం మంచి అలోచన అని పేర్కొన్నారు. కుర్మేడు గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెంటమళ్ల జంగయ్య, వార్డు సభ్యులు , వికలాంగులు , తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధన కొరకు ఐక్యంగా ఉద్యమిద్దాం: వివోఎల జెఎసి

### -కొనసాగుతున్న నిరవధిక సమ్మె:

*మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



స్వయం సహాయ సంఘాల బలోపేతంతో పాటు వాటి ఆర్థిక పరిపుష్టి,మహిళలకు స్వయం ఉపాధి కల్పన కొరకు ఉద్దేశించిన రుణాల మంజూరిలో కీలకపాత్ర పోషిస్తున్న తమ న్యాయమైన డిమాండ్ల కొరకు ఐక్యంగా ఉద్యమిద్దామని వివిఎల జెఎసి పిలుపు మేరకు ఐకెపి, వివిఎల ఉద్యోగుల సంఘం(బిఆర్‌టియు), సిఐటియుల అధ్వర్యంలో చేపట్టిన నిరవదిక సమ్మె చేపట్టినట్లు సంఘం మండల అధ్యక్షురాలు కప్పల లక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 15 నుండి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ పెండింగ్ సమస్యలైన తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీసవేతనం 26వేలు ఇవ్వాలని, 10లక్షల సాధరణ భీమా, ఆరోగ్య భీమా వర్తింప చేయడంతో పాటు ఐడికార్డులు అందజేయాలనే తదితర డిమాండ్ల కొరకు వివిధ పద్దతిలో నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ అధికారుల్లో స్పందన లేదని, దీంతో సమ్మె నోటీసు ఇచ్చి సమ్మె బాట పట్టినట్లు తెలిపారు. అంతకు ముందుకు రూరల్ ఎస్ఐ నర్సింహులుగౌడ్‌కు సమ్మె నోటీసు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి కె.చంద్రకళ, కోశాధికారి భూణోతు జాను, మట్టపల్లి చంద్రశేఖర్, జగడం లక్ష్మిపార్వతి, నాగలక్ష్మి, రాంబాబు, సావిత్రి, శంకర్, దైద యశోధ తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ టాలెంట్ టెస్ట్‌లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 17:*




ఈ అబ్యాస్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఐఐటీ టాలెంట్ టెస్ట్‌లో హాలియా మున్సి పాలిటీలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు స్టేట్ ఫస్ట్ ర్యాంకును సాధించారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లకును సాధించారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాలకు చెందిన శ్రీనిధి 9వ తరగతి, మంజునాథ్, వెన్నెల 8వ తరగతి, వాగ్దేవి 6వ తరగతి విద్యార్థులకు సర్టిఫికెట్స్, షీల్డ్‌లను అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి, ఐఐటీ కోఆర్డినేటర్స్ వి.నరేందర్, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌లు, ఉపాధ్యాయులు అభినందించారు.

## అర్థిక మండలి ఎత్తివేతపై రైతుల హర్షం

*మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలంలోని అలగడప, జాలుబావితండా తదితర గ్రామాల్లోని భూములను ప్రత్యేక అర్థిక మండలి పరిధిలో ఆహారశుద్ది కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చేపట్టిన భూ సేకరణను ప్రతిపాదనను నిలిపివేయడంతో స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు చేసిన కృషి అభినందనీయమని రాష్ట్ర అగ్రోస్ అభివృద్ది సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. స్థానిక పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ అధ్వర్యంలో సోమవారం అలగడప గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును రైతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా ఈ ప్రాంత రైతుల సంక్షేమే ధ్యేయంగా లిఫ్టు ఇరిగేషన్లు, చిన్ననీటి వనరులు తదితర పథకాలతో భూములకు సాగు నీరందించిన భాస్కర్‌రావు భూమినే నమ్ముకున్న ఈ ప్రాంత రైతుల భూములను సెజ్‌ల పేరుతో ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్న ప్రయత్నాన్ని నిలువరించి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సేజ్‌లను ఎత్తివేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, నాయకులు పూసపాటి రాజయ్య, చావ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బేటీ బచావో... బేటీ పడావో కార్యక్రమం

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 17:*



అనుముల ప్రాజెక్టు పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమన్ని సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీవో గంధం పద్మావతి బాల్య వివాహాలు, సెలవల ప్రాముఖ్యత, వ్యక్తిగత శుభ్రత, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎక్కువగా మంచినీరు తీసుకోవాలని, నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీల్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. అదే విధంగా యోగా, ధ్యానం నేర్చుకోవాలని, దేశభక్తి కలిగి ఉండాలని, పెద్దల యెడల గౌరవభావంతో ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. 10వ తరగతి ఎగ్జామ్స్ అయిపోయిన పిల్లలు మహిళా ప్రాంగణం నల్లగొండలో కంప్యూటర్ శిక్షణ, టైలరింగ్, బ్యూటీషన్ కోర్సులకు పేర్లు నమోదు చేసుకొని ఎండాకాలం సెలవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీవో సువర్ణ, సూపర్‌వైజర్ రమాదేవి, మేరీ, కెజీబీవీ ఎస్‌వో హైమావతి, ఉపాధ్యాయులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

*మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ అధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందించిన దళితులను ప్రోత్సాహించేందుకు దళితరత్న అవార్డులను ప్రధానం చేస్తారు. అందులో భాగంగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన నాగటి జోసఫ్‌కు అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించే రవీంద్రభారతిలో ఈనెల 14న జరిగిన కార్యక్రమంలో దళితరత్న పురస్కారాన్ని ఉత్సవాల కమిటీ చైర్మన్, మంత్రి కొప్పుల ఈశ్వర్, సాంఘీకసంక్షేమ చీఫ్ సెక్రటరి లోహితారాణ, కమిటి వైస్‌చైర్మన్ బోలుమాల శ్యామ్‌కుమార్, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు చికుడు గుండాలు, యనుమల రాజుకుమార్‌ల సమక్షంలో అందజేశారు. అవార్డు గ్రహీతను సోమవారం స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అవార్డుతో బాధ్యత పెరిగిందని, దళితుల ఉద్ధరణ కోసం, వారిని సామాజికంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగరంగాల్లో చురుకుగా పాల్గొనేలా చైతన్యవర్చాలన్నారు. అవార్డు గ్రహీతను సంఘం జాతీయ నాయకులు బేరి గురుపాదం, తాళ్లపల్లి సురేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, నాయకులు పత్తిపాటి నవాబ్, నాగార్జునాచారి, జక్కా నాగేశ్వర్‌రావు, వాసులు అభినందించారు.

## సొంత ఖర్చులతో వీధిలైట్లు వేయించిన 9వ వార్డు కౌన్సిలర్

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 17:*



హాలియా మున్సి పాలిటీలో 9వ వార్డులో నెల రోజుల నుంచి లైట్లు రావడం లేదని మున్సిపాలిటీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని సోమవారం కౌన్సిలర్ తక్కెళ్లపల్లి ఎల్లమ్మ తన సొంత డబ్బులతో వీధిలైట్లను వేయించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అయినందున మున్సిపాలిటీ అధికారులు మేము ఎంత చెప్పినా మా సమస్యలను పక్కన పెడుతున్నారన్నారు. మున్సిపాలిటీ అధికారులు ప్రజలందరిని సమానంగా చూడాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తక్కెళ్లపల్లి సైదులు, యడవల్లి రంజిత్, కొమ్ము శంకర్, తక్కళ్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## డిప్లొమా కళాశాలలో ముగ్గురి విద్యార్థినిలకు కరోనా

*త్రిపురారం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



మండలంలోని కంపాసాగర్ వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాలలో ముగ్గురి విద్యార్థినిలకు కరోనా సోకినట్లు ప్రిన్సిపాల్ స్వర్ణలతాదేవి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం కళాశాలకు చెందిన విద్యార్థినిలు జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతుంటే వైద్య పరీక్షల నిమిత్తం పెద్దదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయగా ముగ్గురి విద్యార్థినిలకు కరోనా నిర్ధారణ అయినట్లు తెలిపారు. కరోనా సోకిన విద్యార్థినిలను కళాశాలలోని ప్రత్యేకమైన గదిలో తల్లిదండ్రులు సమాచారం ఇవ్వగా వారిని స్వగ్రామాలకు తీసుకెళ్లాలన్నారు. కళాశాల అవరణ అంతా హైపోక్లోరైడ్‌ద్రవనంతో శానిటేషన్ చేయడంతో పాటు విద్యార్థినిలు విధిగా మాస్కులు ధరించి వ్యక్తి గత పరిశుభ్రత పాటించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కరోనాపై విద్యార్థినిలు, తల్లిదండ్రులు అందోళణ చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన వైద్య సదుపాయాలతో వ్యాధి నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థినిల అస్వస్థతపై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య సోమవారం విద్యార్థినిలకు కరోనా అవగాహన కల్పించారు.

# ముస్లీంలకు ఇఫ్తార్ విందులు కాదు 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:*

ముస్లీంలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న హామీని సీఎం కేసీఆర్ నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు మజహర్ మెయినుద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 2014లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెల లోపు ముస్లీం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలతో ముస్లీం మైనార్టీలను కించపరుస్తూ గత తొమ్మిది సంవత్సరాలుగా బూటకపు పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుకుండా పబ్బం గడుపుకుంటూ రంజాన్ నెల మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు, బట్టలు ఇవ్వడం చేస్తూ ముస్లీంలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఈద్గా, ఖబ్రస్తాన్‌కు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా



నిధులు మంజూరు చేయలేదని వాటిని ఎటువంటి అభివృద్ది చేయలేదని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు సాజిద్, మస్తాన్‌వలీ, డాక్టర్ హమీద్, అబ్రార్, మొహినుద్దీన్, మౌలానా, రషీద్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎల్‌పీ నేత జానాను కలిసిన అనుముల మండల కాంగ్రెస్ నాయకులు

*హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 17:*



ఇటీవల స్వల్ప అనారోగ్య సమస్య ఏర్పడి తిరిగి కొలుకున్న మాజీ సీఎల్‌పీ నేత, ఏపీసీసీ సభ్యులు కుందూరు జానారెడ్డిని అనుముల మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లోని జానా స్వగృహంలో కలిశారు. ఈసందర్భంగా జానారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఆరోగ్య విషయాలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పట్టణ ఓబీసీ అధ్యక్షులు కుక్కదాల అంజనేయులు, అనుముల శివాలయం కమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెద్దిరెడ్డి ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి నివారణే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

*కొండమల్లేపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

మిషన్ భగీరథ పథకం దేశానికే ఆదర్శమని దేవరకొండ ఎంఎల్ఎ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో రూ.25లక్షలతో నిర్మిస్తున్న మిషన్ భగీరథ పనులకు ఆయన కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామంలోని ఇంటింటికి సురక్షితమైన తాగునీరు అందించడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టి భవిష్యత్తులో తాగునీరు ఇక్కట్లనేవి లేకుండా ఉండేలా సిఎం కెసిఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని అమలు చేస్తున్నారని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని గ్రామాలలో వేసవిలో నీటిఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ ద స్రునాయక్; సర్పంచ్ గడ్డం శ్రీరాములు, నాయకులు ఉజ్జిని



విద్యాసాగర్ రావు, మేకల శ్రీనివాస్ యాదవ్, ముత్యాల సర్వయ్య, రమావత్ సక్రునాయక్, నేనావత్ శంకర్‌నాయక్; రావుల వెంకటయ్య, కృష్ణయ్య, పల్లి శ్రీను, డిఈ నగేష్, అంజయ్య, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్‌కార్డు బ్యాంకు అకౌంట్ అనుసంధానం రద్దు చేయాలి

*కొండమల్లేపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



ఆధార్‌కార్డు బ్యాంకు అకౌంట్ అనుసంధానం రద్దు చేయాలని టిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంబాలపల్లి ఆనంద్ ఆరోపించారు. సోమవారం మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశాలు, కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డు బ్యాంకు అనుసంధానం రద్దుచేసి పోస్ట్ ఆఫీస్ ద్వారా కూలీల వేతనాలు చెల్లించాలని అన్నారు. ఉపాధి కూలీలను పనికిదూరం చేయడానికి బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. కూలీలందరికీ పనులు కల్పించాలంటే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.200లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆధార్‌కార్డు అనుసంధానం రద్దుచేసి పెండింగ్ బకాయిలు పోస్టాఫీసు ద్వారా అందించాలని అన్నారు. ఉపాధి కూలీలు రూ.200నుంచి రూ.300పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జ్యోతి, అండాలు, పుల్లమ్మ, కాశమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఎన్నికల ఏకగ్రీవం

*మోత్కూరు, ప్రభాతవార్త :*

మోత్కూరు మున్సిపాలిటీ పట్టణ మున్సిపాలిటీ పద్మశాలి సంఘం ఎన్నికలు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గంగుల రాములు, పోచం కన్నయ్య, పోచం సోమయ్య, జల్ది రాములు, మహేశ్వరవెంకటేశ్వర్లు,గుండు ప్రసాద్, పాసికంటి లక్ష్మీనర్సయ్య, కొక్కుల సత్యనారాయణ ప్రకటించారు. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా పోచం భిక్షపతి, కార్యనిర్వాహక అధ్యక్షులు కూరపాటి రాములు, ప్రధాన కార్యదర్శిగా జిల్లా రవీందర్, ఉపాధ్యక్షులుగా పసునూరి యాదయ్య, వేముల నర్సయ్య, కొక్కుల వరలక్ష్మి, కోశాధికారిగా వేముల నారాయణ, సహాయ కార్యదర్శులుగా గుర్రం అంబదాసు, బిరుదు రామకృష్ణ, ప్రచార కార్యదర్శిగా జల్ది సత్యనారాయణ, డైరెక్టర్‌లుగా జల్ది సోమయ్య, పొంగరి యాదగిరి, చిలుకరాములు, రేగోటి





సత్యనారాయణ, పెండెం రాజారాం, మహేశ్వరం నాగరాజు, యెల్లా వెంకటేశం, తాటి కరుణాకర్ మహిళా డైరెక్టర్‌లు పోచం సత్యలక్ష్మి, రవ్వ రమణ, పసునూరి లక్ష్మి ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి సేవలో ఎస్పీ నరసింహారావు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎస్పీ ఇంటెలిజెన్స్ ఎస్పీ టీ.నర్సింగ్‌రావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానంలోనికి వద్దకు విచ్చేసిన ఈయనకు ప్రోటోకాల్‌లో భాగంగా దేవస్థానం అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. నర్సింగ్‌రావు ముందుగా శ్రీస్వామి వారు అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాదత వితరణ గావించారు.

# ఫైర్ ఎస్ఐ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట పట్టణంలో అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా ఫైర్ ఎస్ఐ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని పాత గుండ్లపల్లిలో ప్రజలకు ఆకస్మాత్తుగా అగ్నిప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ .. ఆకస్మాత్తుగా మంటలు చెలరేగినా ... ఇంటిలోని నుండి వంట గ్యాస్ బండ నుండి మంటలు చెలరేగినా వాటిని ఎలా అదుపుచేయాలని వివరించారు. అలాగే మంటలు అదుపు చేయు విషయమై ప్రజలు అడిగిన ప్రజలను నివృత్తి చేశారు.

# శ్రీరామలింగేశ్వరస్వామి వారి దేవాలయంలో అన్నదానం



*మోత్కూరు, ప్రభాతవార్త :*

మోత్కూరు శ్రీరామలింగేశ్వరస్వామి వారి దేవాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం కొంకట్ల మధుసూదన్‌రెడ్డి, మంజుల దంపతులు వారి పెళ్లి రోజును పురస్కరించుకుని అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్ కేక్‌ను కట్ చేయించి మధుసూదన్‌రెడ్డి, మంజుల దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉయ్యాల అంజయ్య, మర్రి ఆనందం, పట్టూరి అంజయ్య, తోట్ల యాదగిరి, బీసు యాదగిరి, గుండా రవి, కోమటి మత్స్యగిరి, సజ్జనం పాండు, రంగయ్య, రాజేష్, బుర్ర నర్సయ్య, బందెల రవి, శ్రీనాథ్, సైదులు, ఆలయ కమిటీ సభ్యులు, వెంకటేశ్వర కాలనీ వాసులు, పట్టణ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉదారత

### -మృతుడి కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయం

అడ్డగూడూరు ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన దాసరి సతీష్ ఇటీవల మరణించిన సంఘటనతో కుటుంబ పరిస్థితి తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీసుకెళ్లగ సానుకూలంగా స్పందించి సతీష్ కుటుంబానికి రూ.50వేలు ఆర్థిక సహాయం పంపించారు. ఈ ఆర్థిక సహాయాన్ని ఆదివారం రాత్రి మండల కేంద్రంలో బలగం సినిమా ప్రదర్శించే స్థలంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పూలపల్లి సతీష్ కుటుంబం సభ్యులకు రూ.50వేలు చెక్కును ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెండల భారతమ్మ, గూడెపు పాండు, బైరెడ్డి సందీప్‌రెడ్డి, సోమన్న మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దూది వెంకటాపురంలో పడాల శ్రీనివాస్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని దూది వెంకటాపురం గ్రామంలో గొట్టిపాముల బిక్షపతి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దైతల శివకుమార్, గొట్టిపాముల సత్యనారాయణ, గొట్టిపాముల సంజీవ, గొట్టిపాముల మనీ, గొట్టిపాముల శివ, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, గోవర్ధన్, సిద్ధులు, రామకృష్ణ, ఋషి, పుండరీకం దేవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సైదిరెడ్డికి ఘన సన్మానం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కొంతం శంకర్ ఆధ్వర్యంలో ఇటీవల సిపి మహేష్ భగవత్ నుండి ఉత్తమ సేవల నిర్వాహంలో భాగంగా అవార్డు అందుకున్న నేపధ్యంలో ఎస్ఐ సైదిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు బండిరాల సుశీల, ఓబీసీ మచ్చ కార్యవర్గ సభ్యురాలు సీతలక్ష్మయ్య, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్ట లింగస్వామి, అవనిగంటి సురేష్, చిలకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సిఎం కెసిఆర్

నాగారం 17 ప్రభాతవార్త



రైతు బాంధవుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం కెసిఆర్ అని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో మహిళా సమాఖ్య మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రైతులను రాజుగా చూడడమే సిఎం కెసిఆర్ లక్ష్యమని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపిపి కూరం మణి వెంకన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ యారాల రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కల్లేట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య, చిప్పలపల్లి సోమయ్య, దేవకరొండ మురళి, ఎలుక సైదులు, ఉప సర్పంచ్ భద్రయ్య, అనంతల సత్తయ్య, ఉపేందర్, మల్లేష్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్వాయి సైదమ్మ, చిప్పలపల్లి వెంకటమ్మ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాఘవులు పార్థివదేహానికి నివాళులు

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన అక్కెనపల్లి రాఘవులు ఆదివారం రాత్రి అనారోగ్యంతో మరణించగా సోమవారం కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి, రాఘవులు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచందర్‌రావు పంపిన రూ.5వేలు, పన్మటి అంజయ్య జైలర్ హెడ్ కానిస్టేబుల్ రూ.5వేలు, సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ రూ.3వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కన్నెబోయిన గంగరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వల్లంభట్ల రవిందర్‌రావు, బొమ్మగాని లక్ష్మయ్య, కంబాల వీరయ్య, కన్నెబోయిన లింగమల్లు, దామెర పిచ్చయ్య, అక్కెనపల్లి నర్సయ్య, నీలగిరి శ్రీను, బండి యాదగిరి, వార్డు సభ్యులు బండి విజయ్ పాల్గొన్నారు.

## చల్లూరు భూ నిర్వాసితుల వినతి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం చల్లూరు గ్రామ భూ నిర్వాసితులు సోమవారం తహాసిల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. తమ భూమి ధరణిలో నుంచి తొలగింపబడినదని, ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదని రైతుబంధు రావట్లేదని, అమ్ముకోవడానికి కూడా వీలు లేకుండా చేసారని, ఇప్పటికి ఆరు సంవత్సరాలు గడిచిన పట్టించుకోవడం లేదని రైతులు, ప్రజా సేవ సమితి సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యను పరిష్కరించనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికైనా సిద్దమేనని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతరాజు శేఖర్, మీస బాల మల్లయ్య, వర్కల తిరుపతి, మాటూరి బాలరాజు, బైకని సత్యం, బైకని శ్రీనివాస్, వరకల చంద్రయ్య, చెట్కూరి యాదగిరి, బింగి ఐలయ్య, పల్లెపాటి చంద్రయ్య, గుమ్మల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగయ్య కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి బియ్యం అందజేత



రాజాపేట ప్రభాతవార్త:

ఇటీవల రాజాపేట గ్రామంలో మరణించిన చెన్నూరి ఆగయ్య కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి సోమవారం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు హరిబాబు, సత్యం, కర్ణాకర్, ప్రశాంత్, ఈశ్వర్, హైమద్, బాలరాజ్, భాస్కర్, సత్యం, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. మృతుని కుటుంబ సభ్యులు కేదారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు ఆసరగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మొరిపిరాల గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నగూడెంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులు అయిన బెజ్జరబోయిన యాకమ్మ మల్లయ్య, బెజ్జరబోయిన పద్మ బాలయ్యలకు చెక్కలను గ్రామసర్పంచ్ సామ తిర్మల్‌రెడ్డి, ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరి అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బెజ్జరబోయిన బాలమల్లయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కోకొండ లక్ష్మీనారాయణ గౌడ్ కోరారు. సోమవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి శక్తి కేంద్రం పరిధిలోని కొండాపూర్ బూత్ మెంబర్ 51లో బూతు కరణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బూత్ కమిటీ పన్నా ప్రముఖ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, స్వశక్తి కరణ్, అల్పకాలిక విస్తారక్, ఏడుముల్ల ఆంజనేయులు, శక్తి కేంద్రం ఇంచార్జ్ గోనె కృష్ణ, సీనియర్ నాయకులు పడాల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు కొన్నే రాజు, బర్ల లచ్చయ్య, ప్రసాద్, విజయ్‌ప్రభాకర్, శివకుమార్, లింగస్వామి, వెంకటేశం, బాలకృష్ణ, మధు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాధపురంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సోమవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రూ.55లక్షలతో మెయిన్‌రోడ్డు, డ్రైనేజీ శంకుస్థాపన. రూ.25 లక్షలతో అసుర్ ఖానా(పీర్ల కొట్టం) ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, రాజాపేట యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, యువజన కోశాధికారి కటకం స్వామి, గ్రామసర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్‌కుమార్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు కొండం రాజు, వార్డు సభ్యులు బింగి పాండు, బల్ల మురళి, బత్తెం సిద్ధిరాములు, నాయకులు కటకం వెంకటేష్, బత్యం బాలరాజు, నల్లా అశోక్, భోగ రాజు, కలకుంట్ల పోచయ్య, ఎంగళ్లాస్ వెంకటేష్, చెన్న నరసింహారావు, బల్ల సుదర్శన్, బిట్ట కార్తీక్, గోరెంకల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ కానుకలు అందజేత

*భూదాన్‌పోచంపల్లి ప్రభాతవార్త:*

భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కులు, రంజాన్ కానుకలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి విచ్చేసి సమారు మండల వ్యాప్తంగా ఉన్న 150 మంది ముస్లింలకు ప్రభుత్వం అందించిన రంజాన్ బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల మాట్లాడుతూ.. మైనార్టీ సంక్షేమం కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ అందించిన ఘనత కేసీఆర్‌దే అని తెలిపారు. ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం ప్రతి ముస్లిం కుటుంబానికి కొత్త బట్టలు అందించడంతోపాటు, మతసామరస్యాన్ని చాటేందుకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి తెలంగాణ ప్రభుత్వం సమైక్యతను చాటుతుందని తెలిపారు. అలాగే ప్రతి పేదింటి ఆడపిల్ల పెళ్లికి కళ్యాణ లక్ష్మీ పథకం వరంలా మారింది అన్నారు. సుమారు 29 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను



ఆయన అందించారు. కేసీఆర్ రూపొందించిన పథకాలలో కళ్యాణ లక్ష్మి గొప్ప పథకం అని ఆయన తెలిపారు. అనంతరం రామలింగంపల్లి గ్రామానికి చెందిన పదిమంది వివిధ పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, జడ్పీటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, ఎమార్వో వీరాబాహీ, ఎంపీడీఓ బాలశంకర్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, ఆర్ఐ వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సాటి సుధాకర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి, శ్రీశైలం గౌడ్ కో ఆప్షన్ మెంబర్లు నుస్రత్ సుల్తానా షరీఫ్, అజ్జు, ఎస్‌కే.అప్జల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముత్యాల మహిపాల్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, దొడ్డ మోని చంద్రం యాదవ్, బిఆర్ఎస్ పట్టణ శాఖ కార్యదర్శి సీత శ్రవణ్‌కుమార్, కే.మహేష్ గౌడ్, సర్పంచులు ఆఖరి రేణుక నరసింహారావు, పర్నె రజిత మల్లారెడ్డి, పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, మట్ట బాలమణి సుదర్శన్ గౌడ్, వస్పరి పారిజాత మహేష్, ఎంపీటీసీలు శంకరమ్మ, కృష్ణయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు కానుకల పంపిణీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

*ఆలేరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:*




ఆలేరు మండలంలోని పేద ముస్లింలకు పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ కానుకలను సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని వైఎస్ఎస్ గార్డెన్‌లో స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పేద ముస్లింలకు కానుకలు పంపిణీ చేశారు. ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేషం, దాసి సంతోష్, ఎండీ ఫయాజ్, కుండే సంపత్, పత్తి వెంకటేష్, పూల శ్రవణ్, జల్లి నర్సింహులు, నాగరాజు, జింకల రామకృష్ణ, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకుడిని కాదు ప్రజా సేవకుడిని: బీర్ల ఐలయ్య

## -యాదగిరిగుట్ట పట్టణంలో ప్రారంభమైన హాత్ సే హాత్ జోడో యాత్ర

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరిపల్లి బుడిగ జంగాల కాలనీ, యాదగిరిపల్లి ఎస్సీ కాలనీ, యాదగిరిపల్లిలో, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య చేపడుతున్న హాత్ సే హాత్ జోడో యాత్ర సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. బిఆర్ఎస్, బిజేపీ చేసిన మోసాలను ప్రజలకు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, హింస, మత ద్వేషంతో బీజేపీ దేశాన్ని చీల్చుతుంటే భారతావనిని ఐక్యం చేయాలానే సంకల్పంతో భారత్ జోడో యాత్ర పేరుతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 135రోజులు, 14 రాష్ట్రాలు, 4088 కీలోమీటర్లు పాదయాత్రతో ప్రేమ, శాంతి, జాతి ఐక్యత అనే నినాదంతో సాగిన రాహుల్ గాంధీ యాత్రకు కొనసాగింపుగా పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాలతో ఆలేరు నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టిమని తెలిపారు. కేసీఆర్ రైతు రుణమాఫీ చేయపోవడంతో అప్పుల్లో అన్నదాతలు ఉన్నారని తెలిపారు. కేసీఆర్ రైతు



రుణమాఫీ చేయకపోవడంతో అప్పుల్లో అన్నదాతలు ఉన్నారని తెలిపారు. దళితులకు సీఎం మూడు ఎకరాల భూమి ఇస్తామని, 10లక్షల దళిత బంధు పేరుతో కేసీఆర్ మోసం చేసారని, ఇంటికో ఉద్యోగం పేరుతో దగా చేసి నిరుద్యోగ భృతి ఊసేలేదని అన్నారు. ధరణి పేరుతో రైతుల భూములను దోచుకున్నారని ఆరోపించారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెపిపనా హామీ మార్చిపోయారని, ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ప్రజలందరినీ ఈ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. ఈ పాదయాత్రలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

*నాగారం 17 ప్రభాతవార్త*



నాగారం మండలంలోని యునైటెడ్ ఆఫ్ వారి సహకారంతో రూరల్ ఇన్సిట్యూట్ ఆఫ్ సెంటర్ ఫర్ ఎక్స్‌లెంట్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో మహిళల 90 రోజుల శిక్షణ పూర్తి చేసిన అనంతరం సర్టిఫికెట్లు, మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ ముత్తయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుంతకండ్ల ముకుందారెడ్డి, నిర్వాహకులు మొగుల్ల అమరేందర్, రమేష్, మార్కెట్ డైరెక్టర్ మంచినీళ్ల మహేందర్, వేణుగోపాల్‌రెడ్డి, మల్లేష్, సాయి, యాదగిరి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి బలం

*రాజాపేట ప్రభాతవార్త:*

టిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తల బలగమే పార్టీకి బలమని, కేసీఆర్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోని సబండ వర్ణాల గోస తీర్చిన దేవుడు సీఎం కేసీఆర్ అని ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రాజాపేటలోని మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆత్మీ సమ్మేళనంలో ఆమె పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతిపక్షాలకు పాలిటిక్స్ ఒక గేమ్ లాగా మారిందని కానీ టిఆర్ఎస్‌కు పాలిటిక్స్ ఒక టాస్క్ అని



తెలియజేశారు. దేశ ప్రజలకు అందం పెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగిందని, పంటల ఉత్పత్తిలో వృద్ధి సాధించిందని తెలియజేశారు. 2014లో వానాకాలం యాసంగి పంటల ఉత్పత్తిలో సాధించిన దానికంటే పది రెట్ల ఎక్కువ ఉత్పత్తిని తెలంగాణ రాష్ట్రం సాధిస్తుందని తెలిపారు. సంపదలను పెంచాలి, పెంచిన సంపదను పేదలకు పంచాలని కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందని, కానీ బీజెపీ ప్రభుత్వం పేదలను దోచి ఆదానీ, అంబానీలకు దోచిపెడుతుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత రైతులకు 24 గంటల ఉచితకారంతో రైతుబంధు, కేసీఆర్ కిట్టు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబాకర్, దళిత బంధు, చేనేత గీత వృద్ధులకు, వితంతువులకు ఆసరా పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుందని పేర్కొన్నారు. రానున్న కాలంలో టిఆర్ఎస్ పార్టీ భారత దేశంలో మార్పుకు శ్రీకారం చుడుతుందని తెలియజశ్రారు. ప్రతి గడపగడపకు కేసీఆర్ ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన వారు లేరని తెలిపారు. నేడు రాష్ట్రంలో అన్ని రంగాలలో ఎంపిటిసి, జడ్పిటిసిలు స్థానిక ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కేసీఆర్‌కి దక్కిందని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో మిషన్ కాకతీయ ద్వారా 530 చెరువులకు మరమ్మతులు చేపట్టి గ్రౌండ్ వాటర్‌ను పెంచామని తెలిపారు. 27 చెక్ డ్యాములను ఏర్పాటు చేసామని, తద్వారా ఆలేరు ప్రాంతం సస్యశ్యామలం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేంద్ర రెడ్డి, యాదాద్రి భువనగిరి ఆత్మీయ సమ్మేళన ఇంచార్జ డాక్టర్ యాదవ రెడ్డి మాధవరెడ్డి, మండలపార్టీ డైరీ డైరెక్టర్లు ఆర్కాల గాల్‌రెడ్డి, చింతలపురి వెంకట్రాంరెడ్డి, జాలరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, ఎంపీపీ



గోపగాని బాలమణి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, పిఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాకర్ల ఉపేందర్, మోత్కుపల్లి ప్రవీణ్, టిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ సందుల భాస్కర్ గౌడ్, జెల్ల బిక్షపతి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, సట్టు తిరుమలేష, ఎర్రగోకుల జస్వంత్, రేగు సిద్ధులు, మోతపల్లి నవీన్ బిక్షపతి, ఎడ్ల బాలలక్ష్మి, కాలే సుమలత, పట్టణ అధ్యక్షులు బెదిదే వీరేశం తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలో ప్రధాన వీధుల గుండా భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గులాబీ తోరణాలు, ప్లెక్సీలతో రాజాపటే గులాబీమయంగా మారింది. స్వాగతం ఫెక్సీలు ఏర్పాటు చేసి, గొంగిడి దంపతులను ప్రత్యేక జ్ఞాపకాలతో సత్కరించారు. ఆత్మీయ సమ్మేళనంతో పండుగ వాతావరణం నెలకొంది, కార్యకర్తలలో, నాయకులలో నూతన ఉత్సహం నెలకొంది.

## గాయపడిన టిఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

*నడిగూడెం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



మండలంలోని కరివిరాల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు రణబోతు రామిరెడ్డి ప్రమాదవశాత్తు గాయపడగా సోమవారం కోదాడ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి పరామర్శించారు. సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యం చెప్పారు. రామిరెడ్డికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రణబోతు శ్రీనివాసరెడ్డి, అనంతరెడ్డి, నాగిరెడ్డి లింగారెడ్డి, కాసాని వెంకన్న, అనంతగిరి, చిలుకూరు జడ్పీటీసిలు కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, నాయకులు గుండు విజయ రామారావు, కొండా ఉపేందర్, దున్నా ప్రవీణ్‌కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల నిరసన

*నడిగూడెం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం నడిగూడెం మండలంలో కార్యదర్శులు నిరసన చేపట్టారు. నల్లబా ్యడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. నాలుగేళ్ల అయినా సర్వీస్ క్రమబద్ధీకరించలేదని, ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలపుకోలేదన్నారు. వెంటనే సర్వీస్ క్రమబద్ధీకరిస్తూ జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28నప జరతలపెట్టిన నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు రాంపల్లి సతీష్‌కుమార్, మల్లారెడ్డి, ఉపేందర్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ కర్రి శివ సుబ్బారావు అన్నారు. సోమవారం పట్టణంలోని 18వ వార్డులో శ్రీ చైతన్య స్కూల్ ఆవరణలో కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అంధత్వ నివారణే ధ్యేయంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని ప్రజలందరూ ఇట్టి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి కళ్లద్దాలు, ఆపరేషన్లు, మందులు ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లు జగన్నాథరెడ్డి, కంబాల ప్రసాద్, దానాల వెంగయ్య, గరిణె శ్రీధర్, గురుమూర్తి, కత్తి నాగిరెడ్డి, వేణు, తోమారెడ్డి, వైద్యులు వేణుగోపాల్, సందీప్, ప్రణీత, రజియా, మదార్‌భీ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు హమీద్‌ను పరామర్శించిన శశిధర్‌రెడ్డి

*కోదాడ టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎండి హమీద్‌కు ఇటీవల గుండె సంబంధిత ఆపరేషన్ జరిగి నందున వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని నియోజకవర్గ బిఆర్ఎస్ మాజీ ఇంచార్జి కన్మంత రెడ్డి శశిధర్‌రెడ్డి పరామర్శించారు. సోమ వారం హమీద్ నివాసానికి వెళ్లి తన ఆరోగ్య పరిస్థితిని వివరంగా అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు రోజు వారి కార్య కలాపాలల్లో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ కార్య క్రమంలో అనంతగిరి, చిలుకూరు జడ్పీటీసిలు కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి, బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు రామినేని శ్రీనివాసరావు, పిఆర్‌టియు నాయకులు, రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు ఎండి ఖలీల్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

*అనంతగిరి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



మండల పరిధిలోని అమీనాబాద్, అనంతగిరి, శాంతినగర్, బొజ్జగూడెం తండా గ్రామాల్లో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని, గత తొమ్మిదేళ్ల కాలంలో సుమారు 6.5 రెట్ల ధాన్యం కొనుగోళ్లు పెరిగాయన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, అమీనాబాద్ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, శాంతినగర్ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి, శాంతినగర్ ఎంపిటిసి కరిశె అనూష, బొజ్జగూడెం గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ మాంద్రావత్ ప్రసాద్, రైతు సమన్వయ కమిటీ అధ ్యక్షులు ఈదుల కృష్ణయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాసరావు, కార్మిక సంఘం అధ్యక్షులు కోటేశ్వరరావు, ఏపీఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దళితులను అవమానించిన ఎంపిటిసిపై చర్యలు తీసుకోవాలని సిఐకు వినతి

*మునగాల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

ఈ నెల 14న మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణలో దళితులను అవమానించి, జయంతి వేడుకలకు ఆటంకం కలిగించిన స్థానిక ఎంపిటిసి శ్రీనివాసరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ రెమిడాల రాజు, అంబేద్కర్ సేవా సమితి నాయకులు ఎల్‌పి రామయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో సీఐ వీరరాఘువులుకు ఫిర్యాధును అందజేసి అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, దళితులను అవమానించిన ఎంపిటిసిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల వేదిక జిల్లా కోకన్వీనర్ బాణాల అబ్రహాం, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, హుస్సేన్, బిఎస్‌పి నాయకులు కోట మన్మధుడు, అంబేద్కర్ సేవా సమితి నాయకులు ఎల్. శ్రీను, ఎల్. నవీన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## తక్షణమే అద్దె చెల్లించాలి

*పాలకవీడు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

మండల తహసీల్దార్ కార్యాలయం అద్దె కిరాయి సుమారు రూ. 4 లక్షలకు బకాయి ఉందని, వెంటనే కిరాయి చెల్లించాలని గృహ యజమాని కసిరెడ్డి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గత ఏడు సంవత్సరాల క్రితం పాలకవీడు మండల తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటుకు గాను ఏడు గదులతో ఉన్న తన ఇంటి భవనాన్ని అద్దెకు ఇచ్చానని ఆయన తెలిపారు. కార్యాలయానికి సంబంధించి రూ. 4 లక్షల బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో మంగళవారం తన ఇంటికి తాళం వేయనున్నట్లు ఆయన తెలిపారు.

## ఐకెపి విఓఎల సమస్యలను పరిష్కరించాలి

*చిట్యాల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



ఐకెపి వీఓఎల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ఐకెపి విఓఎలు చేస్తున్న దీక్షా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గత 19 సంవత్సరాల నునండి గ్రామాల్లోని మహిళల అభివృద్ధికి కృషి చేస్తూ మహిళలను స్వయం సహాయక సంఘాలుగా ఏర్పరచి వారిని ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి కృషి చేస్తున్న వారికి కేవలం రూ. 3900 గౌరవ వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, కార్మికులకు రూ. 10 లక్షల భీమా, ఆరోగ్య సౌకర్యం కల్పించాలని, ఐడి కార్డులు ఇవ్వాలని, ప్రతి నెలా వేతనాలు సొంత ఖాతాలలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులను సీసీలుగా ప్రమోషన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏదుల లక్ష్మి, గుడిసె పద్మ, మహంకాళి వనజకుమారి, గుడిసె సువర్ణ, పాకాల సత్యనారాయణ, వడ్డేగాని విజయ, అంతటి వినోద, చింతకింది సుమతి, బూరుగు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు గుండెబోయిన పర్వతాలు, వెలిమినేడు గ్రామానికి చెందిన దేశబోయిన ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం ఆయా గ్రామాల్లో మృతదేహాలను వేర్వేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాడ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఒక్కో కుటుంబానికి రూ. 5 వేల చొప్పున నగుదను ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కాటం వెంకటేశం, ఆర్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అదె ్దల లింగారెడ్డి, ఉపసర్పంచ్ ఆవుల రమేష్, మాజీ ఉపసర్పంచ్ సోమయ్య, ఆవుల సుందర్, కాటం సత్తయ్య, బట్టు అయిలేష్, వలిగొ ండ సత్యనారాయణ, దేశబోయిన మల్లేష్, అంశాల సత్యనారాయణ, శ్రవణ్‌కుమార్, చిరగోని శ్రీశైలం, అంజయ్య, నర్సింహ, మల్లయ్య, సైదులు, రాజు, నరేష్, స్వామి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యుడిగా గోవర్ధన్

*చిట్యాల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ 5వ రాష్ట్ర మహాసభలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా టాప్రా గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ ఎన్నికయ్యారు. హైద్రాబాద్‌లో ఈ నెల 15, 16 తేదీలలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా అకాడమిక్ కమిటీ కన్వీనర్ పగిడిపాటి నర్సింహ, చిట్యాల మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొప్పని యాదయ్య, ఏశమల్ల నాగయ్య, ఉపాధ్యక్షులు రంగా రామలింగయ్య, స్వరూపారాణి, కోశాధికారి కుర్రె శ్రీనివాస్, మండల శాఖ కార్యవర్గ సభ్యులు గోవర్ధన్‌ను అభినందించారు.

# చివరి ధాన్యం గింజవరకు కొనగోళ్లు చేస్తాం

## యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు ,సకాలంలో రైతుల ఖాతాలలో నగదు జమ

<u>చింతపల్లి,17ఎప్రిల్,ప్రభాతవార్త:</u> రైతులు పండించిన ధాన్యం చివరి గింజవరకు కొనుగోలు చేస్తామని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్‌లు తెలిపారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడుతూ కేంద్రం నిర్లక్ష్యం కారణంగా రైతాంగం నష్టపోతున్నదని విమర్శించారు. తెలంగాణలో యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించిందని, చివరి గింజవరకు కొనుగోలు ప్రక్రియనుచేసి సకాలంలో నగదు రైతుల ఖాతాలలోప్రభుత్వం జమ చేయనున్నదని అన్నారు. అన్నదాతల్లో కెసిఆర్ భరోసా నింపుతున్నారని ,రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో రైతాంగంలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. కేంద్రం ధాన్యం కొనుగోళ్లకు స హకరించకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందని, రైతు సంక్షమమే లక్ష్యంగా వేల కోట్ల రూపాయలను సకాలంలో చెల్లింపులు చేస్తుందని అన్నారు. అనంతరం హరిజనపురం గ్రామంలో పల్లేటి కుమార్ దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పాల్గొని కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి,ఎంపిపి భవాని పవన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు, మార్కెట్‌కమిటి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి,యువజన విభాగం మండల అధ్యక్షుడు ఉజ్జిని నరసింహారావు, పిఏసిఎస్ చైర్మన్ వెంకటయ్య, మహిళ అధ్యక్షురాలు సుమతిరెడ్డి,బిఆర్ఎస్ నాయకులు మా సబాస్కర్,కుంభంశ్రీశైలం, ఆరటి మల్లేష్, ఆదిరాల కృష్ణయ్య, పూల యాదయ్య, కేశగోని రవీందర్, దండేటకార్ ప్రసాద్, బద్దేపల్లి నిరంజన్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఖలీద్, శివర్ల శ్రీను , తదితరులు పాల్గొన్నారు.



# హత్య కేసులో నిందితుల అరెస్టు

<u>నల్లగొండ టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త</u>



యువకుడిని వెంటాడి వేటాడి హత్య చేసిన తొమ్మిది మంది నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అపూర్వరావు తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గుంటిపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను ప్రేమిస్తున్నానంటూ వెంటపడుతున్న నవీన్‌ను బాలికకు వరుసకు సోదరుడు అయిన మణిదీప్ గతంలో మందలించారు. దీంతో మనస్తాపం చెందిన నవీన్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్న అనంతరం తిరిగి బాలిక వెంట పడుతుండడంతో బాలిక కూడా నవీన్ ప్రేమను నిరాకరించింది. ఈ క్రమంలో మణిదీప్ నవీన్‌ను చంపేస్తానని బెదిరించినట్లు నవీన్ అతని స్నేహితుడు అనిల్‌కుమార్‌కు తెలిపాడన్నారు. ఈ నెల 9న మృతుడు నవీన్ స్నేహితుడు అనిల్‌కుమార్‌తో కలిసి నిందితులు శివప్రసాద్, మణిదీప్‌లను తిరుమల్ ఇంటి వద్ద మాట్లాడుకోవడానికి రావాలని కోరారు. ఈ క్రమంలో మణిదీప్, శివప్రసాద్‌లు మిగతా నేరస్తులకు సమాచారం అందించి అన్నారం బస్టాప్ వద్దకు పిలిచి అందరూ కలిసి నవీన్‌ను చంపాలని పథకం పన్ని కర్రలు, కత్తులతో నవీన్ ఎక్కడున్నాడో ఫోన్ చేసి సమాచారం తెలుసుకుని మూకుమ్మడిగా చుట్టుముట్టి కర్రలతో దాడి చేయగా అనిల్‌కుమార్ గాయపడ్డాడన్నారు. వెంటనే నవీన్ వారి నుండి తప్పించుకుని పారిపోవడానికి ప్రయత్నించగా నేరస్తులు నవీన్‌ను వెంబడించి నేరస్తుల్లో ఒకరైన రామలింగం నవీన్‌ను కత్తితో 11 సార్లు పొడవగా అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. తరువాత నేరస్తులంతా ద్విచక్రవాహనాలపై పారిపోయి గుంటూరుకు పారిపోయి అక్కడే తలదాచుకుంటున్నారు. వారి వద్ద ఉన్న డబ్బులు అయిపోవడంతో డబ్బులు, దుస్తుల కోసం సోమవారం ఇంటికి రాగా నిడమనూరు, త్రిపురారం ఎస్ఐలు సిబ్బందితో కలిసి నేరస్తులను పట్టుకుని మిర్యాలగూడ డిఎస్పీ ముందు హాజరు పరిచారు. నిందితులు నేరాన్ని అంగీకరించడంతో రిమాండ్ నిమిత్తం కోర్టు ముందు హాజరుపరిచారు. నిందితుల్లో ఇద్దరు బాల నేరస్తులు ఉన్నారు. కేసును చాకచక్యంగా చేధించిన మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, హాలియా సీఐ గాంధీనాయక్, నిడమనూరు ఎస్ఐ ఎం. శోభన్‌బాబు, త్రిపురారం ఎస్ఐ జి. శోభన్‌బాబు, వారి సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేగవంతం చేయాలి

<u>వేములపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త</u>

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలో్ల వరిధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా వేములపల్లి మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం కల్లాల వద్దే రాత్రి నిద్రచేసి అక్కడే కాలకృత్యాలు అల్పాహారం చేసి వినూత్న రీతిలో నిరసన తెలిపి అధికారుల్లో కదలిక తీసుకువచ్చిన మిర్యాలగూడ మాజీ ఎంఎల్ఎ రేపాల శ్రీనివాస్ సోమవారం వేములపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కాంటాలు పెడుతున్న హమాలీ కార్మికులు రైతులతో ముచ్చటించారు. ఈసందర్భంగా హమాలీల కార్మికులతో కలిసి ధాన్యం కాంటాలు వేసి మొదటి బస్తాను బస్తాను మోసి లారీపైకి ఎక్కించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐకెపి సెంటర్లను ప్రారంభించిన పాలకులు, అధికారులు రైతుల ధాన్యాన్ని మ్యాక్చరింగ్ చేసి వెంటవెంటనే కాంటాలు వేసి మిల్లులకు ఎగుమతి చేయాలన్నారు. వాతావరణంలో ఒక్కసారిగా మార్పు కనిపిస్తుండటంతో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసిన రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఆగమై పోతుందనే ఆందోళన చెందుతున్నారన్నారు. అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి ధాన్యాన్ని రైతుల ధాన్యాన్ని కాంటాలు పెట్టేందుకు అవసరమైన హమాలీలను ఏర్పాటుచేసి కొనుగోలు కేంద్రాల్లో నిల్వఉన్న ధాన్యాన్ని కాంటాలువేయాలని డిమాండ్ చేశారు.



మాజీ ఎంఎల్ఎను మనస్ఫూర్తిగా అభినందించిన రైతులు, హమాలీలు..

నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హమాలీ కార్మికులు 96కేజీల బస్తా మోసేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి హమాలీ కార్మికులకు మద్ధతుగా ధాన్యం బస్తామోసి 96కిలోల బస్తాను 50కిలోలకు దింపేందుకు విశేషకృషి చేసి నేడు గత మూడు రోజుల ముందు నుంచి రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని రైతులకు మద్ధతుగా నిలిచిన మాజీ ఎంఎల్ఎ రేపాల శ్రీనివాస్‌ను రైతులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

# అంతరాష్ట్ర దొంగ అరెస్టు

## నిందితుడి వద్ద నుండి 35 తులాల బంగారం, అరకెజి వెండి స్వాధీనం

<u>నల్లగొండ టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త</u>

తాళ ం వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడి బంగారు, వెండి ఆభరణాల చోరీకి పాల్పడుతున్న అంతరాష్ట్ర కరుడుగట్టిన దొంగను సోమవారం అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అపూర్వరావు తెలిపారు. సోమవారం టూటౌన్ సీఐ, సీసీఎస్ సిబ్బంది సంయుక్తంగా విశ్వసనీయ సమాచారం మేరకు వాహనాల తనిఖీ చేపడుతుండగా అనుమానాస్పదంగా వ్యవహరిస్తూ పోలీసులను చూపి పారిపోతున్న నిందితుడిని పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. నిందితుడిని విచారించగా శీలంశెట్టి వెంకటరమణ తన భార్యతో కలిసి జనగాంలో ఉంటూ ఇస్తరాకుల వ్యాపారం చేస్తున్నాడని తెలిపారు. నిందితుడి తండ్రి, రౌడీషీటర్ నాగేశ్వరరావు విజయవాడలో ఉన్నప్పుడు తనను దొంగతనాలు చేయాలని కొట్టి బయటకు పంపగా చిన్నతనం నుండి తాళాలు వేసిన ఇండ్లలో దొంగతనాలు చేసేవాడినని తెలిపాడన్నారు. ఈ విషయంలో పలుమార్లు జైలుకి వెళ్లి వచ్చినట్లు కూడా తెలిపాడన్నారు. విజయవాడ నుండి తణుకు వెళ్లి అక్కడ స్క్రాప్ వ్యాపారం చేశానని, తాడేపల్లిలో తాళాలు వేసిన ఇంట్లో దొంగతనం చేసేవాడని తెలిపారు. తాడేపల్లి నుండి హైద్రాబాద్‌కు వచ్చి బాలానగర్‌లో ఉంటూ అప్పుడప్పుడు విజయవాడ, గుడివాడ వెళ్లి దొంగతనం చేసి వచ్చేవాడినని ఆ తరువాత విజయవాడ పోలీసులు తనను పట్టుకుని జైలుకు పంపారని, 2014లో మైత్రి పోలీస్ టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేయగా రోడ్డు విస్తరణలో హోటల్ కోల్పోయానన్నారు. ఆ తరువాత కరోనా రావడంతో తన భార్యతో కలిసి జనగాంలో నివాసముంటూ ఇస్తరాకుల వ్యాపారం చేస్తున్నానని, ఇస్తరాకుల వ్యాపారంలో వచ్చిన సంపాదన కుటుంబ అవసరాలకు సరిపోకపోవడంతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలు చేసి దాచుకున్న బంగారు



ఆభరణాలు గుంటూరులో అమ్మడానికి వెళ్తున్నట్లు తెలిపారు. నిందితుడు వద్ద నుండి 35 తులాల బంగారం, అరకెజి వెండి ఆభరణాలు సా ్వధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా చేధించిన డిఎస్పీ నరసింహారెడ్డి, టూటౌన్ సీఐ చంద్రశేఖర్, సీసీఎస్ సిఐలు జితేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, ఎఎస్ఐ లింగారెడ్డి, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలి

## ..కలెక్టర్‌కు వినతి

<u>చండూరు/గట్టుప్పల,17ఎప్రిల్,ప్రభాతవార్త:</u>

ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలని బిఆర్ఎస్ పార్టీ గట్టుప్పల మండల కన్వీనర్ ఇడం కైలాసం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. గట్టుప్పలగ్రామంలో నిర్మిస్తున్న కాంతి ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలని గతంలో కోరామని, కలెక్టర్ పనులు ఆపివేయాలని ఆదేశాలు జారీ చేసిన్పటికీ కోర్టు ద్వారా స్టే తెచ్చుకుని తిరిగి పనులు మొదలు పెట్టారని అట్టి పనులను నిలిపివేయాలని ఆయన కలెక్టర్‌కు విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సంబందిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకుంటామన్నారని ఆయన తెలిపారు. కలెక్టర్‌ను కలిసినవారిలో అఖిలపక్ష నాయకులు ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమగాని మల్లేశం, బిజెపి నాయకుడు రావుల పర్వతాలు ,సందీప్ ఉన్నారు.

